


# వైద్య ప్రమాణాలలో ఖమ్మం జిల్లాను
# ఆదర్శంగా తీర్చిదిద్దాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- డ్యూటీ సమయంలో విధులకు సకాలంలో హాజరు కావాలి
- ఆగస్టు 1 నుంచి ఆస్పత్రిలో పని చేసే ప్రతి సిబ్బందికి బయోమెట్రిక్ విధానం అమలు
- జిల్లాలో మరో డెంగ్యూ కేసు మరణం సంభవించకుండా జాగ్రత్తలు పాటించాలి
- ప్రతి ఫీవర్ కేసును వైద్య సిబ్బంది ఫాలో అప్ చేయాలి
- కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య శాఖ అధికారులతో సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్




4

**ఖమ్మం నవభూమి బ్యూరో, జూలై -29:** వైద్య ప్రమాణాలలో ఖమ్మం జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి మంగళవారం వైద్య శాఖ అధికారులతో సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత నెల రోజులలో క్షేత్ర స్థాయి తనిఖీల్లో ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉన్న సిబ్బంది సేవల వినియోగం మరింత ఇంప్రూవ్ చేసుకోవాల్సిన అవసరం ఉన్నట్లు గమనించామని అన్నారు. ఆగస్టు 1 నుంచి ప్రభుత్వ ఆసుపత్రులలో పని చేసే ప్రతి సిబ్బంది అటెండెన్స్ ఆన్ లైన్ లో నమోదు కావాలని, 3 రోజులలో సిబ్బంది రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డ్యూటీ సమయంలో గైర్హాజరు కావడం ఎట్టి పరిస్థితుల్లో సహించమని అన్నారు. వైద్యులు, సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రులకు సకాలంలో హాజరు కావాలని అన్నారు. వైద్య శాఖలో డిప్యూటేషన్ ఆసుపత్రి అవసరాల కోసం మాత్రమే ఉండాలని, వైద్యులు, సిబ్బంది సౌలభ్యం కోసం డిప్యూటేషన్ చేయడానికి వీలు లేదని, ప్రస్తుతం ఉన్న డిప్యూటేషన్ కేసులను కూడా రివ్యూ చేయాలని కలెక్టర్ డి.ఎం.హెచ్.ఓకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వైద్య అధికారులుగా ఆసుపత్రి పరిపాలన బాధ్యత కూడా పకడ్బందీగా పర్యవేక్షించా లని కలెక్టర్ తెలిపారు. ఏ.ఎన్.ఎం పని తీరు, ఫీవర్ సర్వే, ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ వంటి పలు అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ కోరారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంబంధించి రికార్డులను హెచ్.ఎం.ఐ.ఎస్ పోర్టల్ లో సకాలంలో నమోదు చేయాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ అధికారులు వారి పరిధిలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి కాకుండా చూడాలని అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, హెల్త్ సబ్ సెంటర్ పరిధిలో అవసరమైన మేర వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. ప్రతి పీ.హెచ్.సి పరిధి లో లక్ష్యాలు నిర్దేశించుకొని నిర్ధారణ పరీక్షలు చేయాలని అన్నారు. డెంగ్యూ కేసులను తక్కువ చేసి చూపించే అవసరం లేదని, మనం ఎన్ని డెంగ్యూ కేసులు గుర్తించి వారికి అవసరమైన చికిత్స అందిస్తే అంత బాగా పని చేసినట్లుగా పరిగణిస్తామని కలెక్టర్ తెలిపారు. ఔట్ పేషెంట్ వచ్చే ప్రతి ఫీవర్ కేసు రోగికు తప్పనిసరిగా డెంగ్యూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. డెంగ్యూ నిర్ధారణ జరిగిన కేసులలో చికిత్స



అందించడంతో పాటు పరిసర ప్రాంతాల పారిశుద్ధ్య పనులు జరిగేలా చూడాలని అన్నారు. డెంగ్యూ కేసులను రెగ్యులర్ గా ఫాలో అప్ చేయాలని, రక్త కణాలు ఎలాఉంటున్నాయో పరిశీలించాలని అన్నారు. మన విధులలో చూపెట్టె చిన్న నిర్లక్ష్యం కారణంగా ఒక కుటుంబం సభ్యులను కోల్పోయే ప్రమాదం ఉంటుందని, అధికారులు సిబ్బంది అంతా అప్రమత్తతో విధులు నిర్వహించాలని అన్నారు. ఖమ్మం జనరల్ ఆసుపత్రికి అధికంగా రోగులు వస్తున్నారంటే క్షేత్ర స్థాయిలో పి.హెచ్.సి. పని తీరు సరిగ్గా ఉండటం లేదని అర్థం వస్తుందని అన్నారు. ప్రతి పి.హెచ్.సి. వద్ద అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు 20 శాతం బఫర్ స్టాక్ తో అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. పి.హెచ్.సి. లలో మరమ్మత్తు గురైన సి.బి.పి, ఇతర యంత్రాలను వారం రోజులలో బాగు చేయాలని కలెక్టర్ బయో మెడికల్ ఇంజనీర్ ను ఆదేశించారు. ప్రతి పి.హెచ్.సి. పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యపెంచేందుకు కృషి చేయాలని అన్నారు. జిల్లాలో ఒక పి.హెచ్.సి పరిధిలో అత్యధికంగా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగితే మరో చోట అధికంగా ప్రైవేటు ఆసుపత్రిలో ప్రసవాలు పెరుగుతున్నాయని, దీనికి గల కారణాలను కలెక్టర్ పి.హెచ్.సి. వారిగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం ఉంటే ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రిలోకి వెళ్లరని , ఆ నమ్మకం కలిగేలా మన పని తీరు ఉండాలని అన్నారు. ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ నుంచి ప్రసవం వరకు గర్భిణీ మహిళలను రెగ్యులర్ గా ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ లక్ష్యాలను 100 శాతం తప్పనిసరిగా చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి వైద్య అధికారి ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ పై శ్రద్ధ పెట్టాలని, ఆశా కార్యకర్తలు రెగ్యులర్ గా సమావేశాలు నిర్వహించాలని అన్నారు. స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులో ఉన్నప్పటికీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లలో జీరో ప్రసవాలు జరగడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.

నవభూమి

జిల్లా అనుబంధం

30 జులై,2025 బుధవారం పేజీలు:11

www.epaper.navabhoomi.in


# తేనెటీగల పెంపకం
# పర్యావరణ హితం

- సింగరేణి సీఎండీ బలరామ్
- మహిళలకు తేనెటీగల పెంపకం కిట్లను పంపిణీ

2

**కొత్తగూడెం జులై 29 నవభూమి ప్రతినిధి:** తేనెటీగల పెంపకం ఒక లాభసాటి వృత్తి మాత్రమే కాక పర్యావరణకు మేలు చేసే ఒక మంచి కార్యక్రమమని, 100 మంది సింగరేణి ప్రాంత మహిళలకు ఈ వృత్తిలో ఉచిత శిక్షణ ఇచ్చి, కిట్లను కూడా పంపిణీ చేయడం సంతోషంగా ఉందని సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో మంగళవారం తేనెటీగల పెంపకం కిట్ల పంపిణీ సభా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా సింగరేణి సంస్థ కోట్లాది రూపాయల వ్యయంతో అనేక నిర్మాణాలను సమీప గ్రామాల్లో చేపడుతుందని, అలాగే స్థానికుల ఉపాధి అవకాశాలు పెంచడం కోసం ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎన్నో ఉచితంగా అందిస్తోందన్నారు. తేనెటీగల వంటి కీటకాలు మొక్కలపై తిరుగుతూ పరాగ సంపర్కానికి ప్రోది చేస్తాయని, తద్వారా వివిధ రకాల పంటలు బాగా పండుతాయన్నారు. కనుక ఇది పర్యావరణకు, పంటలకు మేలు చేసే వృత్తి అని పేర్కొన్నారు. పంటలకు సమీపంలో వీటి పెంపకం చేపడితే మరింత లాభదాయకంగా ఉంటుందన్నారు. ఖర్చుకు వెనకాడకుండా 100 మంది మహిళలకు ఉచితంగా శిక్షణ అందించాలని, కంపెనీ అందించిన



తేనె తొట్టెల కిట్లతో పెద్ద ఎత్తున తేనె ఉత్పత్తి చేయాలని, మార్కెట్లో తేనెకు ఉన్న గిరాకితో లాభాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన డైరెక్టర్ పా గౌతమ్ పోట్రు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సమీప ప్రాంత అభివృద్ధికి,ప్రజల జీవనోపాధికి తీసుకుంటున్న చర్యలు అద్భుతమని,కంపెనీ అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కలెక్టర్ జితేష్ బి పాటిల్ మాట్లాడుతూ తేనెటీగలపై మహిళలకు ప్రత్యేక ఉపాధి అవకాశ శిక్షణ ఇచ్చిన సింగరేణికి అభినందనలు తెలిపారు. తేనెటీగలకు అనువైన తగు పంటలను కూడా చేపట్టాలని, మునగ, వేప, కూరగాయల వంటివి కూడా సాగు చేయడం మరింత మేలు కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన మహిళలకు తేనెటీగల పెంపకం బాక్సులను, రక్షణ శిరస్త్రాణాలను, చేతి తొడుగులను ఇంకా ఇతర పరికరాలను అతిథులు పంపిణీ చేశారు.

# సాబీర్ పాషాకు ఘన సన్మానం



**కొత్తగూడెం జులై 29 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం ఓల్డ్ డిపో రాష్ట్ర మైనారిటీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి కార్యాలయంలో మంగళవారం ముస్లిం మైనారిటీల ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ఘన సన్మానం చేశారు. రానున్న రోజుల్లో మరిన్ని పదవులు పొందాలని సుఖ శాంతులతో శాంతి శ్రేయస్సుతో ఆయురారోగ్యాలతో ముందుకు సాగాలని హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సన్మాన కార్యక్రమంలో



ఇక్బాల్ ఖురేషి, ఎండి అమీర్ ఖాద్రి, అబ్దుల్ రబ్, ఎండి ఖమర్, వెంకయ్య, ఆబిద్ హుస్సేన్, మాస్టర్ జుబేర్, రంజాన్ అలీ, సలీం, ఎల్ఐసి సిరాజ్, జావిద్, బాబు జాని ఖాన్, ఉర్దూగర్ షరీఫ్, జమీల్, శ్రీనివాస్ రెడ్డి, ఎండి మౌలానా, రుక్ముద్దీన్, కాశి విశ్వనాథం, 22 వార్డు ఎండి యాకూబ్, ఇర్ఫాన్, శమ్యుద్దీన్, మోహిన్, ఎండి, జమాల్, యాకోబ్ ఖాద్రి, హమీద్, జహీర్, ముస్లిం ముఖ్య నాయకులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# సాదాబైనామీలో వచ్చిన దరఖాదారులకు పట్టా పాస్ పుస్తకాలు వెంటనే అందించాలి

## న్యూడెమోక్రసీ నేత గొర్రెపాటి రమేష్

**తిరుమలాయపాలెం జులై 29 నవభూమి ప్రతినిధి:** తిరుమలాయపాలెం మండలం కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి CPIML న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ పాల్గొని మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత భూముల క్రమబద్దీకరణ పేరుతో సాదాబైనామీలో లక్షల దరఖాస్తులు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్నారని ఆ దరఖాస్తులను గత ప్రభుత్వం పరిశీలన చేయటం లో ఫెయిల్ అయింది నేడు కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ పేరు మార్చి భూభారతి పేరుతో భూములను క్రమబద్ధీకరిస్తామని చెప్పి మాటలకే పరిమితం అయ్యారు తప్ప దరఖాస్తుదారుల ను పరిశీలించడం లేదు అని వారు అన్నారు.అనేక వందల కొలది మండలంలో సదాబినామిలో దరఖాస్తులు చేసుకొని రైతాంగం ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని ఎప్పుడు క్రమబద్ధీకరణ జరుగుతుందో తెలియని ఆందోళనలో రైతులు ఉన్నారని తక్షణమే ఆ దరఖాస్తులను పరిశీలించి క్షేత్రస్థాయిలో అందరికీ పట్టా పాస్ పుస్తకాలు అందించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు హత్య ఉప్పలయ్య పోలే పొంగు నాగయ్య గొర్రెపాటి వీరస్వామి వెంకటేశ్వర్లు షబ్బీర్ శ్రీకాంత్ మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో డెంగ్యూ నివారణ ఇన్చార్జి అధికారి పర్యటన





**తిరుమలాయపాలెం నవభూమి జూలై 29:** మంగళవారం ఆయుష్ డాక్టర్ ప్రొఫెసర్ పి. శ్రీకాంత్ బాబు గారు ఖమ్మం జిల్లా డెంగ్యూ నివారణ ఇన్ చార్జి అధికారిగా తెలంగాణ హెల్త్ సెక్రటరీ గారు నియమించిన సందర్భంగా ఈ రోజు జిల్లా లో ఉన్న పి హెచ్ సి కూసుమంచి సిహెచ్ఓ , నెలకొండపల్లి, ఖమ్మం వైద్య విధాన పరిషత్ హాస్పిటల్ లో ఉన్న అన్ని విభాగాలను చూసి ఇదే కాంప్లెక్స్ లో ఉన్న ఆయుర్వేద,,యునాని, రెండిటిని తనిఖీ చేసినారు ఈ కార్యక్రమం లో వరంగల్ ఆర్ డి డి శ్రీ. డాక్టర్ బి. ప్రమీల దేవి గారు, ఆర్డిడి ఆఫీస్ సూపర్డెంట్ , డాక్టర్ పి దశరద్, డాక్టర్ కె పద్మావతి, డాక్టర్ సుధాకర్ డిపిఎం లు రాజు, బాబు, ఫార్మసిస్ట్ లు యస్. ప్రకాష్, జయశ్రీ, సూర్యకల, ఎం ఎం ఓ క్రాంతికుమార్, ఎస్సీ ఎస్ వెంకటేశ్వర రావు యోగా శిక్షకులు ప్రసన్న, శ్రీకాంత్ ఝాన్సీ .వజ్రమ్మ మొదలగువారు పాల్గొన్నారు

# తేనెటీగల పెంపకం పర్యావరణ హితం

**(1వ పేజీ తరువాయి)**ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఈ అండ్ ఎం డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్వీ సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కె.వెంకటేశ్వర్లు, ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు, గుర్తింపు సంఘం (ఏఐటింయూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి. రమణమూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి)వైస్ ప్రెసిడెంట్ పితాంబర రావు, సిఎంఓఏఐ కార్పొరేట్ ప్రెసిడెంట్ సిహెచ్.వెంకటా చారి పాల్గొన్నారు.

# రూ.3.5 కోట్లతో నర్సాపురంలో వసతి గృహానికి శంకుస్థాపన





**దుమ్ముగూడెం (భద్రాచలం) జులై 29 నవభూమి ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వ నిధులతో ధాత్రీ అబ్బా జన్జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్. కార్యక్రమంలో భాగంగా నర్సాపురం ఉన్నత పాఠశాల పరిధిలో వందమంది విద్యార్థుల సామర్థ్యంతో మూడున్నర కోట్ల రూపాయల వ్యయంతో వసతిగృహం మంజూరు చేయబడింది. ఈ వసతి గృహంను మంగళవారం నాడు కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ మాత్యులు ధర్మేంద్ర ప్రధాన వర్చువల్ పద్ధతిలో శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సాపురం ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఈ వసతి గృహం ఏర్పాటు వలన విద్యార్థులందరికీ మంచి పౌష్టికాహారంతో పాటు మంచి విద్యను అందించడానికి మరియు పాఠశాల ఎన్రోల్మెంటు పెరగటానికి ఎంతో దోహదపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి పూజారి రత్నకుమారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. టి.జి.ఇ.డబ్ల్యు.ఐ.డి.సి డిపార్ట్మెంట్ కు చెందిన డిఈ నాగేశ్వర చారి, ఏ.ఇ. దుర్గా శ్రీనివాస్ తో పాటు కాంట్రాక్టర్ సురేష్ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డిఆర్ఎఫ్ బృందం విద్యార్థులకు అవగాహన సదస్సు

## ■ ఎన్డిఆర్ఎఫ్ బృందం వారి అనుభవాల ప్రదర్శనలు





**బూర్గంపాడు జులై 29 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం అధ్యక్షతన కళాశాల, పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గోదావరి వరదల పట్ల మనల్ని, మనం మనల్ని కాపాడుకోవడం అదేవిధంగా సందర్భం బట్టి మరొకరిని కూడా కాపాడడంపై అవగాహన కల్పించారు. అనుకోకుండ పడిపోయిన వ్యక్తికి సిపిర్ చేసి బ్రతికించే విధానం, అగ్ని ప్రమాదం గ్యాస్ లీక్ తదితర అగ్ని ప్రమాదం ద్వారా మనల్ని మనం కాపాడుకోవడం, మరొకరిని కాపాడడంపై అవగాహన కల్పించారు. ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం వారి అనుభవాలను పలు ప్రదర్శనల రూపంలో విద్యార్థులకు చూపారు. దేశంలో జరిగిన ప్రమాదాల పై విద్యార్థులకు వివరించి,పలు ప్రధాన అంశాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారులు వారి సిబ్బందితో పాటు బూర్గంపాడు తహసిల్దార్ కె ర్ కె వి ప్రసాద్, ఎంపిడిఓ జమలారెడ్డి, ఎస్ఐ మేడ ప్రసాద్, ఎంఈఓ సింహారాజు, ప్రిన్సిపాల్ చిన్నా, స్థానిక ఈఓ ప్రభాకర్, పిఆర్ ఏఈఈ సాయి కిరణ్, ఎన్ ఎస్ ఎస్ పి ఓ జి, శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు నరసింహారావు, వీర్రాజు తో పాటు కళాశాల, పాఠశాల అధ్యాపక బృందం, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# యూరియా, డిఏపి కొరత లేకుండా చూడాలి

## ■ ఏఐయుకేఎస్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా




**దమ్మపేట జులై 29 నవభూమి:** ఖరీఫ్ సీజన్లో యూరియా, డిఏపి కొరత లేకుండా చూడాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ మండల కార్యదర్శి పండూరి వీరబాబు డిమాండ్ చేశారు. మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో యూరియా, డిఏపి కొరత లేకుండా చూడాలని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నుంచి తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి, ఇతర మంత్రులు అధికారులు యూరియా, డిఏపి ఎలాంటి కొరత లేదని అవసరమున్నంత రైతులకు సరఫరా చేస్తామని ప్రకటన మీద ప్రకటన చేస్తున్నారని, వాస్తవానికి క్షేత్రస్థాయిలో దీనికి భిన్నంగా ఉందని అన్నారు. సహకార సంఘాల, డీసీఎంఎస్ కేంద్రాల వద్ద పాసుబుక్కులు చేత పట్టుకొని రైతులు తెల్లవారుజామునే లైన్ కడుతున్నారని, కిలోమీటర్ల దూరంలో గంటల తరబడి లైన్లో ఉన్నా,తీరా అధికారి వద్దకు వెళ్లగానే ఎకరానికి ఒక బస్తా లేదా రెండు బస్తాలు ఇస్తున్నారని

రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఎకరాకి నాలుగు బస్తాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.మరో వైపు డబుల్ ఇంజన్ సర్కార్ కాదు కాబట్టి కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి ఇవ్వవలసిన యూరియా కోట ఇవ్వడానికి అనేక ఇబ్బందులు గురిచేస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయానా నడ్డా వద్దకు వెళ్లి విజ్ఞప్తి చేసిన ప్రయోజనం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మనకు రావాల్సిన యూరియా కోట సాధించడానికి తెలంగాణ రాష్ట్రంలో రైతు సంఘాలు కలిసీ ఐక్య ఆందోళన చేయాల్సిన అవసరం ఉందని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కుంజా పాపారావు, తామ రాముడు, కేసరి వెంకటేష్, తాటి వెంకటేష్, గంగాధర నాగమణి, నాగరాజు, పూనం భవాని, కేసరి పోతురాజు, కేసరి బాలరాజు, తంగేళ్ల మహేష్, ఎస్.కె సైదులు, వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఫుట్‌పాత్ కబ్జా చేసిన వారిపై కఠిన చర్య తీసుకోవాలి

### ఆటోస్టాండ్ జోలికొస్తే సహించేది లేదు: ఆటో జేఏసీ నాయకులు శంకర్







**భద్రాచలం జూలై 29 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం కాలేజీ గ్రౌండ్ కి ఆనుకొని ఉన్న ఫుట్పాత్లు ఆక్రమణకు గురవుతున్నాయి అని ఆటో యూనియన్ చేసిన నాయకులు శంకర్ విలేకరుల సమావేశంలో ఆవేదన చెందారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామపంచాయతీ వారు పబ్లిక్ టాయిలెట్లు నిర్మించడం జరిగింది. దానికి ఆనుకుని ఉన్న స్థలం ఆక్రమణకు గురైంది ఈ క్రమంలోనే కొన్ని సంవత్సరాలుగా ఆటో స్టాండ్ అడ్డాగా ఉన్నటువంటి ఆటో కార్మికులు. ఆక్రమణ గురైన స్థలాన్ని కాపాడాలని ఎన్నిసార్లు గ్రామపంచాయతీ ఈవో కి. సబ్ కలెక్టర్ కి విన్నవించుకున్న అధికారులు పట్టించుకోలేదని తెలిపారు. ఇప్పటికైనా కబ్జా గురైన స్థలం ఖాళీ చేయించి బ స్ స్టాప్ నిర్మించాలని. లేనిపక్షంలో వివిధ పార్టీలు. సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు రాజారత్నం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు మునగల శివ, ఏఐవైఎఫ్ నాయకులు సాధన పల్లి సతీష్, పూనెం ప్రదీప్, ఆదివాసీ నాయకులు పూనెం కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# రైతులకు కొండంత అండ చింతకాని సొసైటీ

- అన్నదాతల సేవలో చింతకాని సొసైటీ
- రుణాలు పంటల కొనుగోళ్లలోరైతులకు చేయూత
- ఉత్తమ సొసైటీగా గుర్తింపు
- 71 సంవత్సరాలుగా రైతు సేవ
- పిఏసిఎస్‌లో 10,900 మంది సభ్యులు






**చింతకాని, నవభూమి, జూలై 29:** రైతు సేవే లక్ష్యంగా రైతు రుణాలు పంటల కొనుగోలను సకాలంలో సమర్ధవంతంగా నిర్వహిస్తూ రాష్ట్రంలోనే ఉత్తమ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ప్రగతి పదంలో కొనసాగుతున్నది. చింతకాని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సొసైటీలో అన్ని రకాల ఆర్థిక లావాదేవీలను సమర్థవంతంగా నిర్వహిస్తూ రైతు సంక్షేమమే లక్ష్యంగా నడుస్తూ అన్నదాతలకు అండగా నిలుస్తున్నది. 71 సంవత్సరాలుగా సొసైటీ ద్వారా రైతులకు ఆర్థిక సహకారం, పంటల కొనుగోలు, విత్తన సరఫరా సకాలంలో ఎరువులు అందిస్తూ రైతుకు పూర్తి సహాయ సహకారాలతో అందిస్తున్న చింతకాని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మండల రైతాంగ ప్రశంసలను పొందుతున్నది. రైతులకు ఆన్లైన్ సర్వీసుల కోసం కామన్ సర్వీస్ సెంటర్ ఏర్పాటు చేయడంతో సేవలు విస్తృతమయ్యాయి. పదివేల 01-04- 1954లో ఏర్పడిన చింతకాని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నేటికీ 10,900 మంది సభ్యులతో సమర్థవంతంగా పనిచేస్తున్నది. చింతకాని పి ఎ సి ఎస్ పరిధిలో రామకృష్ణాపురం, గాంధీనగర్, బొప్పారం, పందిళ్ళపల్లి, మత్కేపల్లి, జగన్నాథపురం, బస్వాపురం, కోదుమూరు, రాఘవాపురం, లచ్చగూడెం, నేరెడ , కోమట్ల గూడెం, ప్రొద్దుటూరు, నాగిలిగొండ, చింతకాని, నరసింహాపురం, రాఘవాపురం, వందనం గ్రామాలు ఉన్నాయి. 18 గ్రామాల రైతులకు రుణ సౌకర్యం కల్పిస్తూ పండించిన పంటలను కొనుగోలు చేస్తూ పంటలకు నాణ్యమైన ఎరువులు అందిస్తూ రైతు సేవ చింతకాని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం మండల రైతాంగ మన్ననలను పొందుతూ నిత్యం అన్నదాతలకు అండగా నిలుస్తున్నది.

**విక్రయ కేంద్రాల ఏర్పాటు**

రైతులకు మరింత చేరువయ్యేందుకు పందిళ్ళపల్లి, నాగేలిగొండ గ్రామాల్లో రైతు విక్రయ కేంద్రాలు త్వరలో ప్రారంభం కానున్నాయి. రైతులకు ఎరువుల పంపిణీ, పంటలను కొనుగోలు చేసేందుకు విక్రయ కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. రానున్న ఏడాది పందిళ్ళపల్లి, నాగిలిగొండలో విక్రయ కేంద్రాలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో ఆయా గ్రామాల రైతులకు ఎరువులు, ధాన్యం అమ్ముకోవడానికి సులభతరం కానున్నది. విక్రయ కేంద్రాల ద్వారా అన్నదాతలకు చేరువయ్యేందుకు చింతకాని సొసైటీ సమర్ధవంతంగా పనిచేస్తున్నది.

సొసైటీకి అండగా రైతాంగం, రైతాంగానికి అన్ని విధాల ఆదుకుంటూ పనిచేస్తున్న సొసైటీకి రైతాంగం సైతం వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. బస్వాపురం గ్రామంలో రైతాంగం కృషి ఫలితంగా ఎకరం భూమిలో ఏసీ కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. అలాగే నాగిలిగొండ గ్రామ రైతులు స్వచ్ఛందంగా 40 లక్షలు విలువచేసే 20 కుంటల భూమిని సొసైటీకి ఉచితంగా అందజేయడం రైతుల ఉదార గుణానికి నిదర్శనం. మరోపక్క జగన్నాధపురం లో ఎకరం భూమిని సొసైటీ కార్యకలాపాలకు కేటాయించడంలో రైతుల కృషి ఎంతగానో ఉన్నది. సొసైటీ రైతు సంక్షేమానికి పనిచేస్తుంటే సొసైటీకి సభ్యులుగా ఉన్న వివిధ గ్రామాల రైతులు సొసైటీకి అండగా నిలవడం శుభపరిణామం.

**అన్నదాతలకు సేవ చేయడం అదృష్టం**

అన్నదాతలకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని సొసైటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొండపల్లి శేఖర్ రెడ్డి అన్నారు. రైతులకు సకాలంలో రుణాలు అందజేయడం, పంటలను కొనుగోలు చేయడం, ఎరువులు అందించడం సొసైటీ లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. సొసైటీ వివరాలను ఎప్పటికప్పుడు రైతులకు చేరవేస్తూ విత్తనాలు, ఎరువులు సకాలంలో ఇస్తున్నందుకు ఆత్మసంతృప్తినిస్తుందని పేర్కొన్నారు. సొసైటీ అధ్యక్షుడిగా రైతులకు మేలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని అందుకు రైతులు చూపిస్తున్న ప్రేమ సంతోషాన్నిస్తుందని, జీవితాంతం రైతు సేవలో తన వంతు పాత్ర పోషిస్తున్నాను వెల్లడించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సొసైటీ అభివృద్ధికి ఎంతగానో తోడ్పాటును అందజేయడం వల్లే సొసైటీ సమర్థవంతంగా పనిచేస్తున్నది అన్నారు.

**-సొసైటీ చైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి**

**రైతులకు లబ్ధి చేయడమే లక్ష్యంగా**

సొసైటీ సభ్యుల సహకారంతో చింతకాని సొసైటీని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నామని అందుకు సొసైటీ చైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి సహకారం ఎంతగానో తోడ్పాటును అందిస్తున్నదన్నారు. సొసైటీ లాభాల బాటతో నడుస్తుందని, అందుకు సొసైటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. సొసైటీ చైర్మన్ తో పాటు సభ్యులు అందిస్తున్న సహాయ సహకారాలు రైతులకు మేలు చేసేలా ఉన్నాయని తెలియజేశారు.

**సొసైటీ సీఈవో యారాగాని శ్రీనివాసరావు**

# పర్యావరణ పరిరక్షణలో సింగరేణి చైర్మన్ బలరాంను ఆదర్శంగా తీసుకోవాలి




**కొత్తగూడెం జూలై 29 నవభూమి ప్రతినిధి:** సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో శ్రీనగర్ కాలనీలో మొక్కలు నాటి పంపిణీ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్ మాట్లాడుతూ పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న జిల్లాలో అంతే స్థాయిలో కాలుష్యం పెరుగుతోందని, వాహన కాలుష్యం వల్ల పర్యావరణానికి ఏ విధంగా హాని జరుగుతుందో ప్రతి ఒక్కరు అనుభవిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని రానున్న తరాలకి మనం ఇచ్చే గొప్ప బహుమానం అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి సూపరిటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ సింగరేణి లైజన్ ఆఫీసర్ కలవల చంద్రశేఖర్, పర్యావరణ ప్రేమికులు మొక్కల రాజశేఖర్ గ్రామస్తులు యోగా గురువు లు పిచ్చయ్య, జగన్మోహన్ బండారి, నరేష్, రిషి, బీసీ సంఘం నాయకులు సీతారాం తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల భవిష్యత్‌కు భరోసా వనవాసీ

- చదువులకు సహకరిస్తున్న వారికి కృతజ్ఞతలు
- వనవాసీకు టీవి బహుకరించిన చీమకుర్తి



**చర్ల జూలై 28 నవభూమి ప్రతినిధి:** చదువుతో పాటు క్రమశిక్షణ అందించి విద్యార్థులకు వనవాసీ కళ్యాణ పరిషత్ భరోసా కల్పిస్తుందని సంస్థ గౌరవ సలహాదారు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బివిఎస్ఎల్ నర్సింహారావు అన్నారు. చర్లలోని వనవాసీ కొమరం భీం విద్యార్థులకు వినోదం అందించేందుకు రైస్ పేట గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు చీమకుర్తి సాయిచరణ్ (పండు) మంగళవారం 32 అంగుళాల ప్యానాసోనిక్ ఎల్ ఈ డి టీవీ ను బహుకరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నరసింహారావు మాట్లాడారు సాయి చరణ్ లాంటి యువకుడు ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. చిన్ననాటి నుండే పేద విద్యార్థులకు భారీ వితరణ అందచేసిన చరణ్ యువకులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. విద్యార్థుల అవసరాకు అనుగుణంగా దాతలు సహకరించడం సంతోషకరమని అన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత మంది చేపట్టి విద్యార్థుల భవిష్యత్ కు బాటలు వేయాలని విజ్ఞప్తి చేసారు. ప్రతి ఒక్కరూ ఇక్కడి విద్యార్థుల క్రమశిక్షణ, నడవడికను గుర్తించి బియ్యం, కిరాణా సామాగ్రి, విలువైన వస్తువులను అందచేయడం సంస్థకు గర్వకారణమని అన్నారు. వనవాసీ సంస్థ దేశ వ్యాపితంగా 256 విద్యార్థి నిలయాల ద్వారా పేద విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపుతోందని, ఇందులో తామంతా బాగస్వాములు కావడం గర్వకారణమని అన్నారు విద్యార్థులు సైతం దాతలను అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి విలువైన సమయాన్ని సద్వినియోగ పరుచుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అప్పుడే దాతల వితరణలకు సార్థకత ఉంటుందని అన్నారు. కాగా ఏడాది పాటు విద్యార్థులు నిరాటంకంగా టివి చూసేందుకు ఒక ప్రభుత్వం ఉపాధ్యాయుడు 2,400 లతో రీ చార్జ్ చేయించారు. కార్యక్రమంలో దాత చీమకుర్తి సాయిచరణ్, వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు, నిలయ కమిటీ ఉపాధ్యక్షులు జవ్వాది మురళీకృష్ణ, నిలయ కమిటీ సభ్యులు శివరాజు కిషోర్, రాజేష్, నిలయ కమిటీ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, చెరుకూరి శ్రీకర్, మామిడి శ్యామ్ పాల్గొన్నారు

# వైద్య ప్రమాణాలలో ఖమ్మం జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

(1వ పేజీ తరువాయి) స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులో ఉన్నప్పటికీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లలో జీరో ప్రసవాలు జరగడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రసవాలు చేసేందుకు అవసరమైన అన్ని పరికరాలను, సహాయ సహకారాలను జిల్లా యంత్రాంగం తరుపున సహాకారం అందిస్తామని అన్నారు.అధికంగా ప్రసవాలు జరిగే 5 పి.హెచ్.సి. లను ఎంపిక చేసి వాటిని 24 గంటల పి.హెచ్.సి. గా మార్చేందుకు ప్రపోజల్స్ తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రపంచంలో డయాబెటిస్ క్యాపిటల్ భారత దేశం ఉందని అన్నారు. ఎన్.సి.డి. సర్వే ను అధికారులు సీరియస్ గా పరిగణించాలని అన్నారు. ఎన్.సి.డి. సర్వే లో ముందుగానే మధుమేహం, బీపీ లను గుర్తిస్తేఅవసరమైన చికిత్స అందిస్తే క్రిటికల్ కేసులు తగ్గిపోతాయని అన్నారు. ప్రస్తుతం సబ్ సెంటర్ లో ప్రాథమికంగా టీబీ నిర్ధారణ పరీక్షలు జరగాలని అన్నారు. జిల్లాలో గుర్తించిన వల్నరబుల్ జనాభాకు వ్యాధి లక్షణాలు ఉంటే ఫైనల్ నిర్ధారణ పరీక్షలు చేయాలని అన్నారు. టిబి ముక్త్ భారత్ లక్ష్యం దిశగా పని చేయాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఆస్పత్రి వద్ద అందుబాటులో ఉన్న వ్యాధి నిర్ధారణ పరీక్షా కిట్లు, ఇంకా అవసరమైన కిట్ల వివరాలతో ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ల్యాబ్ టెక్నీషియన్లకు డిప్యూటేషన్ రద్దుచేసి ఒరిజినల్ పోస్టింగ్ ప్రదేశాలు పని చేసేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సి ఈ ఓ దీక్షా రైనా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, జెడ్పీ డిప్యూటీ సి ఈ ఓ నాగపద్మజ, ఆసుపత్రి సూపరింటెండెంట్ లు, సంబంధిత వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం



**రుద్రంపూర్ జూలై 29 నవభూమి:** కొత్తగూడెం విద్యానగర్ కాలనీలో ఉన్న మంత్రి పొంగులేటి శీనన్న క్యాంపు కార్యాలయంలో పార్లమెంటు సభ్యులు శ్రీరామ సహాయం రఘురాం రెడ్డి ద్వారా మంజూరి చేయబడిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాజీ కౌన్సిలర్ సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై.శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం జరిగింది

# సాకి చెరువు కట్టపై మహనీయుల విగ్రహాలు: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పటాన్ చెరు డివిజన్ పరిధిలోని రహదారికి ఇరువైపులా ఉన్న మహనీయుల విగ్రహాలను సాకి చెరువు కట్ట పైన ఏర్పాటు చేయబోతున్నట్లు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం జాతీయ రహదారుల సంస్థ అధికారులతో కలిసి జాతీయ రహదారి విస్తరణ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మియాపూర్ నుండి సంగారెడ్డి వరకు చేపడుతున్న జాతీయ రహదారి విస్తరణ మూలంగా రామచంద్రపురంతో పాటు పటాన్ చెరు డివిజన్ పరిధిలోని రహదారి సమీపంలో గల మహనీయుల విగ్రహాలు వేరే చోటికి తరలించాల్సి వస్తుందని తెలిపారు. ప్రధానంగా పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మహాత్మా బసవేశ్వరుడి విగ్రహం, ప్రజా గాయకుడు గద్దర్, స్వామి వివేకానంద, కొండ లక్ష్మణ్ బాపూజీ, తెలంగాణ అమరవీరుల స్థూపం, చాకలి ఐలమ్మ, రాణా ప్రతాప్, సర్వాయి పాపన్న, చత్రపతి శివాజీ విగ్రహాలను సాకి చెరువు కట్టపై ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మహాత్మ గాంధీ విగ్రహాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోకి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఇక్రిశాట్ పక్కన, చాచా నెహ్రూ విగ్రహాన్ని ఐబి సమీపంలోకి తరలించనున్నట్లు తెలిపారు.

# ఉద్యాన పంటలపై అవగాహన కల్పించిన జిల్లా అధికారి

**తిరుమలాయపాలెం నవభూమి జూలై 29** మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి శ్రీ. ఎం వి.మధుసూదన్ తిరుమలయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు, తేట్టాలపాడు మరియు తాళ్లచెరువు గ్రామాలలో సాగు లో ఉన్న ఉద్యాన పంటలు అయిన ఆయిలపామ్, బొప్పాయి, అరటి సాగు మరియు పందిరి కూరగాయలు, బంతి పూల క్షేత్రాలను సందర్శించి, సాగు పై అవగాహన కల్పించారు. అలాగే మండలం లో ఉన్న మిరప నర్సరీ లను తనిఖీ చేసి తగు సూచనలు తెలియజేశారు. అలాగే రాజారా%శీ% గ్రామం లో కొత్తగా ఆయిలపామ్ ప్లాంటేషన్ ను సందర్శించి సాగులో మెలుకువలను మరియు ఆయిలపామ్ సాగుకు ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీ ల గురుంచి వివరించారు. ఈ కార్యక్రమం లో పాలేరు డివిజన్ ఉద్యాన అధికారి పి . అపర్ణ మరియు గోద్రెజ్ కంపెనీ క్షేత్ర స్థాయి సిబ్బంది లక్ష్మణ్ రావు, అజయ్ కుమార్, వెంకటేష్ మరియు రైతులు డి . శ్రీనివాస్, నరసింహారావు, శేషగిరిరావు మరియు నరేందరరెడ్డి తదితరులు పాల్గొన్నారు ?









# మొండి వర్రె గ్రామంలో డ్రైనేజీ నిర్మాణం వెంటనే చేపట్టాలి

- గ్రామంలో బురదమయంగా వీధులు
- కరువైన గ్రామ పంచాయతీ అధికారులు పర్యవేక్షణ
- సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు నిమ్మల మధు డిమాండ్



**ములకలపల్లి జులై 29 నవభూమి:** మొండి వర్రె గ్రామంలో వీధులు బురదమయంగా మారినాయని, వెంటనే గ్రామానికి డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని సిపిఎం మండల కమిటీ సభ్యులు నిమ్మల మధు డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని మొండి వర్రె గ్రామాన్ని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మాస్ లైన్ కార్యక్రమంలో సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొండి వర్రె గ్రామంలో వీధులు బురదమయంగా మారినాయని, బురదలో దోమలు, ఈగలు విపరితంగా ఉన్నాయని, దోమలు స్వైరవిహారం చేస్తున్నాయని, గ్రామస్తులు విషజ్వరాలు, వివిధ రోగాల బారిన పడే ప్రమాదం ఉందని అన్నారు. గ్రామంలో రోడ్డు లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సిసి రోడ్డు నిర్మాణం ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో సమస్యలతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతుంటే గ్రామ పంచాయతీ సెక్రటరీ పర్యవేక్షణ లోపం ఉందని, ప్రజల సమస్యలు తెలుసుకోవడంలో పంచాయతీ సెక్రటరీ విఫలం చెందారని, నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయతీ సెక్రటరీ పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా నేటికీ దోమల మందు పిచికారి చేయించలేదని, గ్రామాల పరిశుభ్రత పట్టించుకోవడం లేదని విమర్శించారు. గ్రామంలో బేస్ మెంట్ పూర్తి అయి ఇందిరమ్మ ఇల్లు నెలల గడుస్తున్నా బిల్లులు చెల్లించడంలో పంచాయతీ సెక్రటరీ నిర్లక్ష్యం వహిస్తున్నారని, గ్రామస్తులు తమ దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. వర్షం కురిస్తే గ్రామంలో వరద వచ్చి కొంత మంది ఇండ్లు మునిగి పోతున్నాయని అన్నారు. తక్షణమే ఉన్నత స్థాయి అధికారులు స్పందించి మొండి వర్రె గ్రామంలో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బోర్రా జోగయ్య, బోర్రా శ్రీను, కుర్సం కన్నయ్య, వూకె చుక్కయ్య, కుర్సం పోతురాజు, సీతమ్మ, శ్రీను, కమల, బోర్రా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ ద్వారానే భూమి కొనుగోలు

- లీగల్‌గానే అన్ని హక్కులు పొందాను
- ఆంజనేయరాజు

**కల్లూరు, నవభూమి, జూలై 29:** కల్లూరు మండలం చంద్రుపట్ల రెవెన్యూ పరిధిలో 13 కుంటల భూమి, పేరువంచ రెవెన్యూ పరిధిలో 1.01 ఎకరాల భూమిని 2014లో మానాల రవికుమార్ వద్ద కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకొని, లీగల్ గా అన్ని హక్కులు పొంది పట్టాదారు పాసుపుస్తకం తీసుకున్నట్లు కల్లూరుకు చెందిన తోకచిచ్చు ఆంజనేయరాజు తెలిపారు. ఇట్టి భూమిని గత 10 సంవత్సరాల నుండి సాగు చేస్తూ, పలుమార్లు బ్యాంకు రుణాలు పొంది, రైతుబంధు వంటి పథకాలకు అర్హత కలిగి లబ్ధి పొందామని అన్నారు. ఆనాటి నుండి ఇప్పటివరకు నేను సాగు చేస్తూ ఫల సాయం పొందుతున్నారని అన్నారు. ఇదిలా ఉండగా గత కొన్ని నెలలుగా రవికుమార్ అతని భార్య మేము అక్రమంగా భూమిని ఆక్రమించామని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. మామిడి తోటలో కాపు తగ్గిన పెద్ద చెట్లను





నరుకుతున్న సమయంలో వారు ఇరువురు అక్కడ చేరుకొని ఇది మా భూమి అంటూ తప్పుడు ప్రచారాలు చేస్తూ, స్థానిక పోలీస్ స్టేషన్ లో మాపై ఫిర్యాదు చేశారని వాపోయారు. ఈ విషయమే స్థానిక పోలీస్ షన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# ప్రజలు బీజేపీ వైపే చూస్తున్నారు

- ■ రాష్ట్ర అభివృద్ధి బిజెపితోనే ..
- ■ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు

**ఖమ్మం, జులై 29 నవభూమి:** దేశ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని, రాష్ట్రంలో అధికారంలోకి రావటమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు న్. రామచంద్రరావు పిలుపునిచ్చారు. మంగళవారం ఖమ్మంలో జరిగిన బీజేపీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయంపై ధీమా వ్యక్తం చేశారు. గతంతో పోలిస్తే బీజేపీ ఎంతో బలోపేతం అయిందని, భవిష్యత్‌లో ఖమ్మం కమ్యూనిస్టులకు కాకుండా బీజేపీకి కంచుకోటగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కమ్యూనిస్టులు ప్రపంచవ్యాప్తంగా తుడిచిపోతున్నారని, వాళ్ళను అవమానించాలనే ఉద్దేశం లేదు కానీ, వాస్తవం అదేనన్నారు. ఇప్పటికే చాలా మంది కమ్యూనిస్టులు బీజేపీలోకి రావాలని సిద్ధంగా ఉన్నారు అని అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇవ్వాలని బీజేపీ బలంగా మద్దతిస్తోందన్నారు.

**యూరియా వివాదంపై తుమ్మలకు సవాల్:**

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, "కేంద్ర ప్రభుత్వం కావలసినంత యూరియా ఇస్తోందని, అయినా కూడా యూరియా సమస్య ఎందుకు వస్తోందని ప్రశ్నించారు. బ్లాక్ మార్కెట్ లోకి వెళ్తున్న యూరియా నియంత్రణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వదేనని అన్నారు.

"యూరియా విషయంలో తాను చెప్పింది తప్పైతే తాను రాజీనామా చేస్తానని, తుమ్మలది తప్పైతే ఆయన రాజీనామా చేస్తారా అంటూ సవాల్ విసిరారు. 19 నెలలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. "ఖమ్మం, నల్గొండ కాంగ్రెస్ నేతలు ముఖ్యమంత్రికి సరిగా సహకరించడం లేదని ఆరోపించారు. గతంలో %దీ=ా% హయాంలో భాజపా నేతలపై తప్పుడు కేసులు పెడితే కార్యకర్త ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని గుర్తు చేశారు. భవిష్యత్తు ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయం అని ఖమ్మం జిల్లాలో బీజేపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ముందుకు సాగాలని, ప్రజలు బీజేపీ వైపు ఆలోచిస్తున్నారని, ఏ ఎన్నిక వచ్చినా బీజేపీకి అవకాశం ఇవ్వాలని ప్రజలను అభ్యర్ధించారు. దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుంది అన్నారు. రాష్ట్రంలో ఖమ్మం జిల్లాకు ప్రాధాన్యత ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ముగ్గురు మంత్రులు జిల్లా నుండి రావడం ప్రత్యేకతను సూచిస్తోందన్నారు. పంచాయతీ రాజ్ ఎన్నికల్లో పార్టీ శక్తిని చాటాలని కార్యకర్తలను పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.









## భక్తి గీతాలు ఆలపిస్తున్న గాయకులు ఘనంగా 'నీ గానమే నా ప్రాణం'

### రాష్ట్ర వ్యాప్తంగా తరలివచ్చిన గాయకులు



**పాల్వంచటౌన్ జూలై 29 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని ఆత్మ లింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగ ణంలో మంగళవారం ఉదయం 6 గంటల నుంచి సాయం త్రం 6 గంటల వరకు 12 గంటల పాటు నీ పాటేనీ గానమే నా ప్రాణం అనే నిరంతర భక్తి గీతాలాపన కార్య క్రమాన్ని నిర్వహించారు. అఖిల భార త అయ్యప్ప దీక్ష ప్రచార సమితి పాల్వంచ శాఖ వారి ఆధ్వర్యంలో 52వ వేదిక ద్వారా నిర్వ హిం చిన కార్యక్రమానికి ఉమ్మ డి తెలుగు రాష్ట్రాల నుంచి వందల మంది పైగా గాయకులు గాయకులు తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జాతీయ అధ్యక్షులు రాజ్ దేశ్ పాండే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణమాసం ఉత్తరా నక్ష త్రాన్ని పురస్కరించుకొని నిర్వ హించిన ఈ కార్యక్రమానికి ఇంత పెద్ద ఎత్తున ఆదరణ లభించడం అభినందనీయమన్నారు. ఆత్మ లింగేశ్వరాలయ ధర్మకర్త మచ్చా శ్రీనివాసరావు,ఆలయ ప్రధాన అర్చకులు జితేందర్ శర్మ నేతృ త్వంలో నిర్వహించిన ఈ కార్యక్ర మంలో పెద్ద ఎత్తున అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు

## సింగరేణి సిఎండి బలరాంకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఐఎన్టీయుసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్



**రుద్రంపూర్ జులై 29 నవభూమి:** సింగరేణి చైర్మన్ అండ్ మేనేజ్మెంట్ డైరెక్టర్ పర్యావరణ ప్రేమికులు బలరాం పుట్టినరోజు సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు ఆధ్వర్యంలో జీకే ఓసీలో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సి.ఎండి బలరాం కు కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్ వారి బృందం ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రజాక్ మాట్లాడుతూ బలరాం ఐఆర్ఎస్ సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకతలో క్రియాశీలక పాత్ర పోషించారని తెలియజేశారు. అదేవిధంగా వారు స్వయంగా నిన్నటి వరకు 19775 మొక్కలు నాటడం జరిగిందని ఈరోజు 225 మొక్కలు నాటి సింగరేణిలోనే చరిత్ర సృష్టించి 20,000 మొక్కలు నాటిన ప్రకృతి ప్రేమికుడు అని మాట్లాడారు. అదేవిధంగా కొత్తగూడెం ఏరియాలో నిర్వహించిన వన మహోత్సవంలో భాగంగా గత ఆరేళ్లలో 20 వేలకు పైగా మొక్కలు నాటి సంరక్షిస్తున్న సింగరేణి సీ.ఎండీ ఎన్.బలరామ్‌కు విశ్వ గురు వరల్డ్ రికార్డు ప్రదానం చేయడం సింగరేణి సంస్థకు గర్వకారణం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు విప్లవ రెడ్డి, భీముడు, పోశం శ్రీనివాస్, క్రాంతి కుమార్, నాగ మోహన్, కాసర్ల సమ్మయ్య, మల్లారపు కొమురయ్య, గోపు కుమార్, సత్తార్, సీతారామరాజు, భరత్, లక్ష్మణ్ రాజు, దుర్గా సింగ్, కనకం కుమారస్వామి, పవన్, రాజేంద్ర ప్రసాద్, వసంత్, కనకరాజు, ప్రసాద్, కనకం కుమారస్వామి, సాగర్ ఇతర ముఖ్య నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఐటీడీఏ పీవో రాహుల్





**భద్రాచలం జూలై 29 నవభూమి ప్రతినిధి:** వర్షాకాలంలో ఆదివాసి గిరిజన గ్రామాలలో వైరల్ ఫీవర్ డెంగ్యూ. మలేరియా వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున భద్రాచలం ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపి అన్ని రకాల టెస్టులు నిర్వహించి వ్యాధి నిర్ధారణ అయితే తప్పనిసరిగా వైద్య సేవలు అందించాలని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం నాడు భద్రాచలంలోని ప్రభుత్వ ఏరియా వైద్య శాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి లేబరేటరీ, ఆపరేషన్ థియేటర్, గర్భిణీ స్త్రీల కాన్పుల గది, కంటి ఆపరేషన్ల వార్డు, అల్ట్రా సౌండ్ స్కానింగ్ గది మరియు రికార్డులను పరిశీలించారు. గిరిజనులకు అందిస్తున్న వైద్య సౌకర్యాల గురించి ఆసుపత్రి పర్యవేక్షకుడు రామకృష్ణను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాలనుండి వివిధ రకాల జబ్బులకు వైద్యం చేయించుకోవడానికి గిరిజనులు వస్తూ ఉంటారని, వారికి సరైన వైద్యం చేసి మందులు అందజేయాలని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గర్భిణీ స్త్రీలు ఇబ్బంది పడకుండా వారి గ్రామాల నుండి అంబులెన్స్ లో తీసుకొని రావాలని, డెలివరీ అయ్యే వరకు పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉన్నది లేనిది పరిశీలించి, తల్లితోపాటు బిడ్డ కూడా సక్రమంగా వైద్య చికిత్సలు చేయాలని అన్నారు. పీహెచ్సీ పరిధిలో పనిచేసే సిబ్బంది గర్భిణీ స్త్రీల పట్ల జాగ్రత్తలు తీసుకొని వారికి నెలసరి చికిత్సలు ఏ విధంగా తీసుకోవాలో అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం వివిధ వార్డులలో చికిత్స పొందుతున్న రోగులను ఆస్పత్రిలో వైద్య సేవలు సక్రమంగా అందుతున్నది, లేనిది అడిగి తెలుసుకున్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలు సమయానుకూలంగా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో సంబంధిత వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. లేబరేటరీ మరియు వార్డులలో ఏమైనా మైనర్ రిపేర్లు ఉంటే దానికి సంబంధించిన ప్రతిపాదనలు తనకు సమర్పించాలని ఆసుపత్రి పర్యవేక్షకుడు రామకృష్ణకు సూచించారు. అంతకుముందు ఐటీడీఏ ప్రాంగణంలోని వైటీసీ పక్కన గల గిరిజన మహిళ ఆరోగ్య కార్యకర్తల శిక్షణా కేంద్రాన్ని సందర్శించి, శిక్షణ తీసుకుంటున్న మహిళలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని, ముఖ్యంగా కరెంటు మంచినీటి సౌకర్యం, టాయిలెట్లు, బాత్రూంలు, డోర్లు వారికి సౌకర్యంలా ఉండేలా మరమ్మత్తులు చేయించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఎం హెచ్ ఓ సైదులు, ఏటీడీఓ అశోక్ కుమార్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, డిప్యూటీ డిఎంహెచ్ఓ చైతన్య, టి ఏ శ్రీనివాస్, హెచ్ ఈ వోలు కృష్ణయ్య, లింగా నాయక్, శిక్షణ కేంద్రం ట్యూటర్లు లక్ష్మి, పావని, వార్డెన్ సుశీల, ఏరియా ఆసుపత్రి డాక్టర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ గుడిలో ఆగస్టు 2న హుండీలలో కానుకల లెక్కింపు



పాల్వంచ టౌన్ జూలై 29 నవభూమి ప్రతినిధి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం, కేశ్వాపురం-జగన్నాథపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం( పెద్దమ్మ గుడి) లో మంగళవారం శ్రీ అమ్మవారికి తేదీ 29-05-2025 నుండి తేదీ01-08-2025 వరకు భక్తులు మొక్కుబడిగా సమర్పించిన హుండీలలోని కానుకలను తేదీ02-08-2025 న శనివారం రోజున ఉదయం8.00 గంటల నుండి పెద్దమ్మ గుడి దేవస్థానం ఆవరణంలో లెక్కింపు నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి తెలిపారు.

**పెద్దమ్మ గుడి ఆలయంలో టెండర్ కం బహిరంగ వేలం**

శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో తేదీ 04.08.2025 సోమవారం రోజున మధ్యాహ్నం 2.00 గంటల నుండి దేవస్థానమునకు చెందిన రెండు ఏసీ ఫంక్షన్ హాల్స్ హక్కుకై ఆన్ లైన్ %ఖ్రజా:7/వఅఎవతీ.వఖ్రీఖఅస్త్రుఅం.ఖ్రీఅ.అ%‌ వెబ్ సైట్ నందు లేదా దేవస్థాన కార్యాలయంలో తేదీ 04-08-2025 వరకు 2000 రూపాయలు చెల్లించి దాఖలు చేసుకోవాలన్నారు. కొత్త కాంప్లెక్స్ లోని షాప్ నెంబర్-1,2 లను, పాత కాంప్లెక్స్ లోని షాప్ నెంబర్-01,03,04, భక్తులు సమర్పించిన కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు, చీరలు ప్రోగు చేసుకునే లైసెన్స్ హక్కు, పూలు, పూల దండలు అమ్ముకునే హక్కు, టీజులు, లైసెన్స్ హక్కులు పొందటానికి దేవస్థానం తరఫున ప్రోగు చేసిన చీరలు అమ్మకం, పాత షాపు నెంబర్ -01 లోని బల్లలు, బొమ్మలు, ఇతర వస్తువుల అమ్మకాలకు షీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించనున్నారు. తేదీ. 04.08.2025 రోజున 200 రూపాయలు చెల్లించి షెడ్యూల్ పొందాలన్నారు. మధ్యాహ్నం1.30 గంటలకు షెడ్యూల్ లో చూపబడిన విధంగా ధరవత్తు డి.డి జతచేసి టెండర్ వేసి బహిరంగ వేలం పాటలో పాల్గొన్నారు. ఇతర వివరాలకు దేవస్థాన కార్యాలయం లో సంప్రదించాలని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీ కుమారి తెలిపారు.

# సీతారామ ప్రాజెక్టు పుంపు హౌస్ నుండి పొలాలకు దారి కల్పించాలి

## రైతుల పొలాలకు దారి సౌకర్యం కల్పించేంత వరకు పోరాటం ఆగదు

## సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్



ములకలపల్లి జూలై 29 నవభూమి: సీతారామ ప్రాజెక్టు పెన్సింగ్ తీసివేసి ఒడ్డు రామవరం, సంజీవపల్లి, గ్రామల రైతులకు సాగు భూములకు దారి కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని ఒడ్డు రామవరం, సంజీవ పల్లి, గ్రామాల రైతులతో జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణం కాకముందు నుంచే రైతులు సాగు చేసుకుంటున్నారని సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మించి పంప్ హౌస్ దగ్గర నుంచి రైతులు సాగు చేసుకుంటున్నారని, ఇప్పుడు రైతులు పంట పొలాలకు దారి ఇవ్వాకుండా చెట్లు వేసి రైతుల పంటల సాగుకు ఆటంకం కలిగిస్తున్నారని అన్నారు. సుమారు 300 ఎకరాల రైతులు పండించిన పంటలు తెచ్చుకోవాలన్న ఆటంకం కలిగిస్తున్నారని రైతులకు మరో దారి లేక 100 మంది రైతులు పంటలకు వెళ్ళల్లన్న చేతి కి వచ్చిన పంటలు తెచ్చుకోవాలన్న ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతుల సాగుకు దారి కి ఆటంకం కలిగించకుండా దారి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాయం అమల, హేమని, తిరపతమ్మ, నాగేశ్వరావు, రవీందర్ మరియు శంకర్ తదితరులు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## ■ ఐటిడీఏ అదనపు వైద్యాధికారి డాక్టర్ సైదులు






భద్రాచలం జూలై 29 నవభూమి ప్రతినిధి: ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆదివాసి గిరిజన గ్రామాలలో సీజనల్ గా వచ్చే డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వ్యాధులు ప్రబలకుండా సంబంధిత మలేరియా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గ్రామాలలో మలేరియా, డెంగు, టైఫాయిడ్ వ్యాధులు కట్టడి చేసి మరణాలు జరగకుండా చూడాలని ఐటీడీఏ ఐటీడీఏ అదనపు వైద్యాధికారి డాక్టర్ సైదులు అన్నారు.

మంగళవారం నాడు ఐటిడీఏ సమావేశం మందిరంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచనల మేరకు మలేరియా నోడల్ పర్సన్స్, సబ్ యూనిట్ ఆఫీసర్స్, టెక్నికల్ సూపర్వైజర్స్ తో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ అయిపోయే వరకు మలేరియా అధికారులు, సిబ్బంది గ్రామాలలో విస్తృతంగా పర్యటించాలని, ప్రతి నెల ఏడవ తేదీ నుండి 17వ తేదీ వరకు ప్రతి గ్రామంలో రాపిడ్ ఫీవర్ సర్వే నిర్వహించి, దోమలు ప్రబలకుండా జాగ్రత్తలు వహించాలని, గ్రామాలలో ఇంటింటికి తిరిగి ప్రజలకు శుభ్రత గురించి అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి గ్రామంలో ఆశా కార్యకర్తలు, మలేరియా సిబ్బంది కలిసి మంగళవారం, శుక్రవారం తప్పనిసరిగా డ్రై డే, ఫ్రైడే పాటించాలని, ఏదైనా గ్రామంలో మలేరియా కేసులు వచ్చినట్లు నిర్ధారణ అయితే ఆ గ్రామంలో ప్రత్యేకమైన మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో మలేరియా కేసులు పాజిటివ్ అని తేలితే వారికి తప్పనిసరిగా వైద్య చికిత్సలు చేసి సరిపడా మందులు అందజేయాలని అన్నారు. 15 రోజులకు ఒకసారి ప్రతి పాఠశాల, వసతి గృహాలలో ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి విద్యార్థినీ, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని వారికి సుచి శుభ్రత గురించి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చైతన్య, మలేరియా ప్రోగ్రాం అధికారి డాక్టర్ స్పందన, టీబి ప్రోగ్రాం అధికారి డాక్టర్ పుల్లారెడ్డి, ఎపిడ మీయాలజిస్ట్ ఇమ్మానియేల్, హెచ్ ఇ ఓ లింగా నాయక్, డిపి ఎం ఓ పాయం శ్రీనివాస్, హెచ్ ఇ ఓ గోంది వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మొబైల్ ఫోన్లు రికవరీ - బాధితులకు అప్పగింత







ఖమ్మం క్రైం, నవభూమి, జూలై 29: కమిషనరేట్ పరిధిలో ఇప్పటివరకు 2360మొబైల్ మొబైల్ ఫోన్లు మిస్సింగ్, చోరికి గురికి గురైనట్లు సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టర్ ( సీఈఐ ఆర్)లో నమోదు కాగా వాటిలో 28 రికవరీ చేసినట్లు అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సంబంధిత బాధితులకు వాటిని అప్పగించినట్లు ఆయన తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ ఆదేశాల మేరకు ఐటీ బృందం ఆధ్వర్యంలో సిఈఐఆర్ పోర్టర్ ద్వారా మొబైల్స్ ట్రాక్ చేసి అప్పగించినట్లు పేర్కొన్నారు. రికవరీ చేసిన సుమారు 8 లక్షల వరకు ఉంటుందని ఆయన తెలిపారు. ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలక పరికరం అయ్యిందని, ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్న, నగదు లావాదేవీలు చేయాలన్న మొబైల్ ఫోన్ పైనే ఆధారపడేంతగా ప్రాధాన్యం సంతరించుకుందని అన్నారు. మొబైల్ ఫోన్ ఎక్కడైనా పోగొట్టుకున్న, చోరికి గురైతే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించనవసరం కష్టమేనని అన్నారు. పోయిన ఫోన్ లను వెతికి పెట్టడానికి పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందన్నారు. సెల్ ఫోన్ల రికవరీ లో కీలకంగా వ్యవహరించిన ఐటి సెల్ ఎస్సై సత్యనారాయణ, టెక్నికల్ బృందాన్ని ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ అభినందించారు.

# సీపీఐ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఫహీమ్ దాదా



కొత్తగూడెం జూలై 29 నవభూమి ప్రతినిధి: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభలు జూలై 26, 27 తేదీలలో అశ్వరావుపేటలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. జిల్లా వ్యాప్తంగా 23 మండలాల నుండి 700 మంది సిపిఐ పార్టీ ప్రతినిధులు హాజరై రెండు రోజులు మహాసభలను విజయవంతం చేయడం జరిగింది. సుమారు పది సంవత్సరాల నుండి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ లో పనిచేస్తూ విద్యార్థుల సమస్యలపై అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తూ, గత కొన్ని రోజుల క్రితం ఏఐవైఎఫ్ జూలూరుపాడు లో జరిగిన మహాసభలో జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికై, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉద్యమాలు చేస్తూ నేటితరం యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడని మణుగూరులో జరిగిన గత 2వ మహాసభలలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికై సిపిఐ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ ఎర్రజెండా ఉంటుందని పోరాటాలు చేస్తూ, అతి చిన్న వయసులోనే కొత్తగూడెం ప్రజల గుండెల్లో స్థానం సంపాదించి, అశ్వరావుపేటలో జరిగిన సిపిఐ మూడవ మహాసభలలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడుగా ఎన్నుకోవడం జరిగింది. ఫహీమ్ దాదా స్పందిస్తూ పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తానని నేటి యువతరం రాజకీయాల వైపు రావాలని సిపిఐ పార్టీ బలోపేతానికి కృషి చేసే విధంగా యువతకు చైతన్యం కలిగిస్తానని, సిపిఐ పార్టీతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు అదేవిధంగా నాపై నమ్మకం విశ్వాసంతో జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా లకు, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు చెప్పుకున్నారు.

# చేతి వృత్తులకు భవిష్యత్తులో విలువ పెరుగుతుంది: కలెక్టర్ జీతేష్ వి పాటిల్



**కొత్తగూడెం జులై 29 నవభూమి ప్రతినిధి:** జిల్లా యువత చేతివృత్తుల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం ఐడిఓసిలో నిర్వహించిన ఫర్నిచర్ ప్రొడక్షన్ అసిస్టెంట్ కోర్సుపై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ ప్రోగ్రామ్ చేయగలదు కానీ ఫర్నిచర్ తయారు చేయలేదు. ఈ వృత్తుల్లో స్థిరత, ఆదాయం రెండూ ఉంటాయి అని పేర్కొన్నారు. ఈ శిక్షణ పూర్తి అయిన అనంతరం నెలకు రూ.15,000 నుండి రూ.30,000 వరకు పారితోషికంతో ఉద్యోగ అవకాశాలు ఉండగా, కొందరికి రూ.1 లక్ష వరకు వేతనాలు అందే అవకాశముందని కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని యువత వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు.

# బానోతు విజయలక్ష్మి పరామర్శించిన, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు





**కొత్తగూడెం జులై 29 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు కొత్తగూడెం పర్యటన సందర్భంగా మంగళవారం ఆయన రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బానోతు విజయలక్ష్మిని ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఇటీవల విజయలక్ష్మి భర్త గిరిజన నాయకుడు కిషన్ నాయక్ మృతి చెందారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సీతారాం నాయక్, జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ప్రముఖ న్యాయవాది జీవికే మనోహర్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు డాక్టర్ బిందు పల్లవి ని, ఆమె సేవలను ప్రశంసించారు.

# ప్రభుత్వ వైద్యం పట్ల పాలకుల నిర్లక్ష్య వైఖరి విడనాడాలి

- పీఓడబ్ల్యూ రాష్ట్ర మాజీ కార్యదర్శి చంద్ర అరుణ
- గుండాల ప్రభుత్వ ఆసుపత్రిను 30 పడకలకు పెంచాలి
- పివైఎల్ రాష్ట్ర నాయకులు పూనెం మంగయ్య




**గుండాల జులై 29 నవభూమి:** దేశ పౌరులందరికీ ఉచితంగా వైద్యం అందిస్తామని అధికారంలోకి వచ్చిన పాలకులు నేడు పేద, మధ్య తరగతి ప్రజలకు వైద్యం అందించడంలో విఫలమవుతున్నారని పిఓడబ్ల్యు రాష్ట్ర మాజీ కార్యదర్శి చంద్ర అరుణ అన్నారు. అనేక ప్రభుత్వ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా, సరిపడా మందులు సరఫరా చేయకుండా అసౌకర్యాలకు నిలయంగా ప్రభుత్వ ఆసుపత్రులను మార్చుతున్నారని వారన్నారు. పివోడబ్ల్యూ, పివైఎల్, పిడిఎస్యు ప్రతినిధి బృందం మంగళవారం గుండాల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పి ఓ డబ్ల్యు రాష్ట్ర మాజీ కార్యదర్శి చంద్ర అరుణ, పి వై ఎల్ రాష్ట్ర నాయకులు పూనెం మంగయ్య లు మాట్లాడుతూ గుండాల ప్రభుత్వ ఆసుపత్రిను 30 పడకలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు. గుండాల ఆసుపత్రిలో కరెంట్ సౌకర్యం సరిగా లేదని, వాటర్ ట్యాంక్ లీకేజీ కావడంతో నీటి కొరత ఉందని, హాస్పటల్ బిల్డింగ్ కు కిటికీలు, తలుపులు దెబ్బతిని అసౌకర్యంగా ఉందని వారన్నారు. ఈ పిహెచ్సికు 60 గ్రామాల నుండి రోగులు వైద్యం చేయించుకోవడానికి వస్తుంటారని వారికి ఆసుపత్రి సరిపోవటం లేదని దీనిని 30 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దాలని వారన్నారు. అలాగే గుండాల హాస్పిటల్ నందు ప్రతినెల 15 నుంచి 20 ప్రసవాలు జరుగుతున్న గైనకాలజిస్ట్ మహిళా డాక్టర్ లేకపోవడం దుర్మార్గం అన్నారు. ఈ సమస్యలపై జిల్లా వైద్యాధికారిని కలిసి రిప్రజెంట్ చేస్తామని వారన్నారు. రీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాలను పర్యవేక్షించాలని, సీజనల్ గా వచ్చే వ్యాధులను నివారించే చర్యలు చేపట్టాలనివారుఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షులు వై సావిత్రి, జిల్లా నాయకురాలు కోరం ముత్తక్క, పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోతు నరేందర్, పి వై ఎల్ ఇల్లందు డివిజన్ కార్యదర్శి సనప కుమార్, గుండాల మండల అధ్యక్షులు వూకె శ్రావణ్, పి ఓ డబ్ల్యు, పి వై ఎల్ మండల నాయకులు ఈసం విజయ, వి.అరుణ, ఈసం ప్రభాకర్ కుంజా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో ఆరోగ్యకరమైన మొక్కలు పెంచడం లక్ష్యంగా చర్యలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- బ్లాక్ ప్లాంటేషన్ మొక్కల పెంపకానికి పటిష్ట కార్యాచరణ
- వనమహోత్సవం విజయవంతానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- మెగా బ్లాక్ ప్లాంటేషన్ మొక్కల పెంపకానికి రఘునాథపాలెం మండలంలో అనువైన స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం నవభూమిబ్యూరో, జూలై 29:** భావితరాలకు పచ్చదనం ఇచ్చే మొక్కలు పెంచే వన మహోత్సవం కార్యక్రమం విజయవంతానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. రఘునాథపాలెం మండలం జింకల తండా గుట్ట వద్ద వన మహోత్సవం వంటి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుకోసం మేగా బ్లాక్ ప్లాంటేషన్ మొక్కల పెంపకానికి అనువైన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. గుర్తించిన స్థలంను ఎర్రమట్టితో చదునుచేసి మంత్రులతో వివిపి మెగా ప్లాంటేషన్ లో మొక్కలు నాటే కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమం క్రింద నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వన మహోత్సవం క్రింద బ్లాక్ ప్లాంటేషన్ కొరకు జిల్లాలో గుర్తించిన స్థలాల లెవెలింగ్, గుంతల తవ్వకం పనులు, అవసరమైన మొక్కలు, మంత్రి వర్యులచే మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలను ప్రణాళికా ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నర్సరీలో అందుబాటులో ఎన్ని ఎత్తైన మొక్కలు ఉన్నాయి, బయట నుంచి ఎన్ని తెప్పించుకోవాలో ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ కోసం గుర్తించిన స్థలాలలో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించాలని అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యకరమైన, ప్రజలకు ఉపయోగపడే మొక్కలు పెంచాలని అన్నారు. నాటిన మొక్కలకు రెగ్యులర్ గా నీళ్లు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, రఘునాథపాలెం తహసీల్దార్ శ్వేత, ఎంపీడివో, అటవీ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.





## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ సమక్షంలో

# కాంగ్రెస్‌లో చేరిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు తోటకూరి శివయ్య

**ఇల్లెందు జూలై 29 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తోటకూర శివయ్య మంగళవారం హైదరాబాదు గాంధీభవన్ లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఏఐసిసి సెక్రెటరీ, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ తోటకూర శివయ్యకు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు లభిస్తుందని ఆమె అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తెలియ చెప్పాలని ఆమె కోరారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతిపక్ష పార్టీలకు డిపాజిట్ రాకుండా కష్టపడి పని చేయాలని కోరారు. ఎమ్మెల్యేగా కోరం కనకయ్య గెలుపుకు కష్టపడ్డ ప్రతి ఒక్కరినీ ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలు ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కు పుష్పగుచ్చం అందించారు. ఇదే క్రమంలో అక్కడే ఉన్న తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఏఐసీసీ సెక్రెటరీకి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పత్తే మహమ్మద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






## దర్శకుడు కొత్తపల్లి శేషు చిత్రాలకు అంతర్జాతీయ అవార్డులు

### కొత్తపల్లి టీమ్‌కు ఘన సన్మానం

### ప్రజలను చైతన్య పరిచే చిత్రాలు రూపొందించాలి: జిల్లా అదనపు కలెక్టర్ పిన్ని రెడ్డి శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం రూరల్, నవభూమి, జూలై 29:** సమాజాన్ని ప్రభావితం చేయగల కథాంశాలతో ప్రజలను చైతన్యపరిచేలా చిత్రాలు రూపొందించాలని జిల్లా అదనపు కలెక్టర్ పిన్ని రెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇటీవల ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ సినీ రచయిత, దర్శకుడు కొత్తపల్లి శేషు దర్శకత్వం వహించిన కల్లూరు అప్పయ్య, సంక్రాంతి 2కె25 చిత్రాలకు ఎంతో ప్రజాదరణ లభించడంతోపాటు అంతర్జాతీయ అవార్డులు లభించిన విషయం అందరికీ తెలిసిందే. నెల నెల వెన్నెల కార్యక్రమంలో భాగంగా ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో సంక్రాంతి 2కె25 చిత్రాన్ని ప్రదర్శించారు. ఈ చిత్రాన్ని తిలకించిన ప్రేక్షకులు, అతిథులు, పుర ప్రముఖులు కొత్తపల్లి శేషు టీమును అభినందించారు. మొబైలు అతి వినియోగం, అనవసర ఉపయోగంపై రూపొందిన ఈ చిత్రం గురించి పలువురు అతిథులు, ప్రేక్షకులు జిల్లా అదనపు కలెక్టర్ పిన్ని రెడ్డి శ్రీనివాస్ రెడ్డికి వివరించారు. సమాజానికి ఇలాంటి చిత్రాలు కావాలని, ఇలాంటి కథాంశంతో చిత్రాన్ని రూపొందించిన కొత్తపల్లి శేషుని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. తాను ఈ చిత్రం తప్పకుండా చూస్తానని చెబుతూ తన పర్సనల్ ఫోన్ నెంబర్ ని ఆయన దర్శకుడికి అందజేశారు. ఈ సందర్భంగా చిత్రం యూనిట్‌కి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. సురభి నాటకాలను ప్రస్థావిస్తూ చేసిన గొప్ప ప్రసంగం హైలెట్‌గా నిలిచింది. సభా కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కొత్తపల్లి శేషు ని శాలువా, సర్టిఫికెట్ తో ఘనంగా సన్మానించారు. ఆయనతోపాటు ఈ చిత్ర యూనిట్ సభ్యులు, ప్రముఖ నటుడు మొగిలి గుణకర్, కెమెరా మెన్లు ఉదయ్ కుమార్, వైరా చందు, తారాగణం యామిని, వైదేహి, అన్నపూర్ణ, రవి తోప్, కావేరి రామ్‌లను జిల్లా అదనపు కలెక్టర్ సన్మానించారు. తాను చక్కని టీమ్ వర్క్‌తో ఇంతటి విజయం సాధించానని, ముఖ్యంగా ఈ చిత్ర నిర్మాత ప్రముఖ విద్యావేత్త గుజ్జారి శ్రీధర్ బాబు సంపూర్ణ సహకారం ప్రోత్సాహంతో తమ కృషి ఫలించిందని రచయిత దర్శకుడు కొత్తపల్లి శేషు అన్నారు. ఈ సందర్భంగా తమ చిత్ర ప్రదర్శనకి చక్కని అవకాశం ఇచ్చిన నెల నెల నిర్వాహకులు ఏఎస్ కుమార్, ఎన్ రవి, జగన్మోహన్రావు, సదానంద్, మేళ్లచెరువు, వెంకటేశ్వరరావు తదితరులకి కృతజ్ఞతలు తెలిపారు

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా

- వైభవంగా ముగిసిన జిల్లా మహాసభలు
- సభల్లో పలు తీర్మానాలు ఆమోదం
- ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలుపుకోవాలి
- స్థానిక ఎన్నికల్లో ఐక్యంగా ముందుకు సాగుదాం
- బలమైన కేంద్రాల్లో సత్తాచాటుదాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా




**కొత్తగూడెం జూలై 29 నవభూమి ప్రతినిధి:** ప్రజా సమస్యల పరిష్కారమే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ప్రధాన ఎజెండా అని, ఆ సమస్యల పరిష్కారం కోసం ఎందాకైనా, ఎవ్వరితోనైనా పోరాటం చేసేందుకు సిద్ధం అని ఆ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా తెలిపారు. మంగళవారం శేషగిరి భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంగా ఈనెల 26,27 తేదీల్లో సిపిఐ జిల్లా 3వ మహాసభలు అత్యంత ఘనంగా జరిగాయని, ఆ మహాసభల్లో 30 మందితో జిల్లా కార్యవర్గాన్ని, 79 మందితో కౌన్సిల్ ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారు. మహాసభల కంటే ముందే 22 రెవెన్యూ మండలాలు, 3 మున్సిపాలిటీలు, 1 నగరపాలక సంస్థ పరిధిలో 713 గ్రామశాఖల మహాసభలు జరిపామని, జిల్లా వ్యాప్తంగా సిపిఐలో 13474 మంది శాశ్వత ప్రాథమిక సభ్యత్వం కలిగిన వారు ఉన్నట్లు జాతీయ నాయకత్వ సూచనల మేరకు కమిటీలో 10 శాతం యువతకు, మరో 10 శాతం మహిలకు ప్రాధాన్యత కల్పించామని, మహాసభ వేదికగా 49 తీర్మాణాలు ఆమోదం పొందాయన్నారు. ఇందులో ప్రధానంగా సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నదీ జలాలు జిల్లాలోని ప్రతీ ఎకరాకు అందించాలని, కొత్తగూడెం, ఇల్లెందుల్లో ఓపెన్ కాస్టు బొగ్గు గనులను తక్షణమే ప్రారంభించాలని, అన్ని జిల్లా కేంద్రాల్లో కళాక్షేత్రాలు నిర్మించాలని, నూతన విద్యావిధానాన్ని ఉపసంహరించు కోవాలని, విద్యారంగానికి కేంద్ర బడ్జెట్లో 10 శాతం, రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులు కేటాయించాలని, విద్యాహక్కు చట్టాన్ని అమలు చేస్తూ బకాయిలు విడుదల చేయాలని, ఆంధ్రాలో కలిసిన ఐదు పంచాయితీలను తిరిగి తెలంగాణలోని భద్రాచలంలో కలపాలని, పేదల సాగులో ఉన్న మిగులు పోడు భూములకు పట్టాలివ్వాలని, జాతీయ ఉపాధిహామీ పథకంలో 200 పనిదినాలు, రోజుకు రూ.600 చెల్లించాలని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, జర్నలిస్టులు, అద్దెకట్లకు నామినల్ ధరకే ఇండ్ల స్థలాలు అందించి ప్రభుత్వం ద్వారా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, స్వామినాథన్ కమీషన్ మేరకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, మహిళలకు విద్యా, వైద్య రంగాల్లో ప్రత్యేక అవకాశాలు కల్పించాలని, మహిళ రక్షణ చట్టాలు, సంక్షేమ చట్టాలు అమలు చేయాలని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, తెలంగాణ ఉద్యమ కారులకు 200 గజాల ఇల్లు, ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరీ చేయాలని, అశ్వారావుపేట కేంద్రంగా రెవెన్యూ డివిజన్, ఆర్టిసి డిపో, హార్టీకల్చర్ యూనివర్సిటీ, పోలీస్ సబ్ డివిజన్ ఏర్పాటు చేయాలని, పాల్వంచ కేంద్రంగా ఎరువుల కర్మాగారం, కేటిపిఎస్లో 800 మెగా వాట్ల పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, జిల్లాలో పెండింగ్లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు కేటాయించాలని, భద్రాచలం గోదావరి కరకట్ట నిర్మాణాన్ని త్వరిత గతిన పూర్తి చేసి వరద ముంపు నుండి గ్రామీణ ప్రాంతాలకు రక్షణ కల్పించాలనే తిర్మాణాలతో పాటు పలు తీర్మాణాలు ఆమోదం పొందాయన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం నూతన నాయకత్వం ముందుకు సాగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నిలుపుకోవాలని, హామీల అమలు కాకుంటే ప్రశ్నించేందుకు, వాటి సాధనకు వెనుకడుగు వేసేది లేదన్నారు. జిల్లాలో సిపిఐ బలమైన నిర్మాణాన్ని కలిగిఉందని, సభ్యత్వం కలిగి వారే కాకుండా ర్యాలీలు, సభల్లో 40 నుండి 50వేల మంది పాల్గొంటున్నారని చెప్పారు. సిపిఐ వందేళ్ల ఉత్సవాల్లో భాగంగా ఎర్రజెండా రెపరెపలాడాలని, క్రిందిస్థాయి నుండి పార్టీ సంస్థగత నిర్మాణం మరింత బలంగా మారాలాని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని, అసెంబ్లీ ఎన్నికల ఒప్పందంలో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఐక్యంగా పనిచేద్దామని, బలమైన స్థానాల్లో గతంలో మాదిరిగానే మన సత్తా చాటుదామని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, ఎస్డి సలీం, మున్నా లక్ష్మీ కుమారి, సరెడ్డి పుల్లారెడ్డి, చంద్రగిరి శ్రీనివాస్, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, భూక్య దస్రు, వీసంశెట్టి పూర్ణ చంద్రరావు, వాసిరెడ్డి మురళీ, కంచర్ల జమలయ్య, అడుసుమిల్లిసాయిబాబు, మువ్వా వెంకటేశ్వరరావు, కందుల భాస్కర్, బి వీరస్వామి, ఉప్పుశెట్టి రాహూల్, ఎస్ కే ఫహీమ్, అద్దగర్ల తాతాజీతోపాటుకౌన్సిల్ సభ్యులు భూక్యా శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# జ్వరాలపై వైద్య సిబ్బంది సర్వే నిర్వహించాలి

### ఖమ్మం జెడ్పీ డిప్యూటీ సీఈవో నాగ పద్మజ



**కామేపల్లి,నవభూమి, జూలై 29 :** కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ సీఈవో నాగ పద్మజ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు.వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యా ధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది చర్యలను వేగవంతం చేయాలని కోరారు.మురికి నీటి గుంటల్లో దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ ను విడుదల చేయాలని కోరారు.రోగులకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలు సుకున్నారు.అనంతరం మండల పరిధిలోని జాస్తిపల్లి,ముచ్చర్ల ఆరోగ్య ఉప కేంద్రాలను కూడా సందర్శించారు.జ్వరాలపై వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు.గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.ప్రతిరోజు ఉదయం 6 నుండి 8 గంటలు, సాయంత్రము 5 గంటల నుండి 6 గంటల వరకు ఫీవర్ సర్వే చేయాలని ఆమె ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఇ ఓ కే.వెంకటేశ్వర్లు,హెల్త్ సూపర్వైజర్ నరేంద్ర నాయక్, ల్యాబ్ టెక్నీషియన్ కల్లూరి ఉమామహేశ్వరరావు,మండల పరిషత్ సూపరిండెంట్ టీ.నరేందర్,ఈ పంచాయతీ ఆపరేటర్ శీలపాక వీరభద్రం,ఏఎన్ఎం లు ఎస్.రమాదేవి,అరుణ,హేమలత,మీనా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** అర్హతలున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తున్నామని, నూతన రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎంపీడీవో సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, పట్టణాలు, డివిజన్లకు సంబంధించిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా నూతన రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఏటా కోట్లాది రూపాయలు వెచ్చించి రేషన్ దుకాణాల ద్వారా పేద మధ్యతరగతి ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తోందని తెలిపారు. డబ్బుల కోసం రేషన్ బియ్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయించ వద్దని విజ్ఞప్తి చేశారు. అలా విక్రయిస్తే శాశ్వత ప్రాతిపదికన రేషన్ కార్డులు రద్దు చేస్తామని హెచ్చరించారు. చిన్నచిన్న కారణాలతో రేషన్ కార్డుల దరఖాస్తులను తిరస్కరించవద్దని అధికారులకు ఆదేశించారు. నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని.. మీసేవ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని కోరారు. మొదటి విడతలో నియోజకవర్గ వ్యాప్తంగా 2096 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి స్వరూప, నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజా, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజు, ఆయా మండలాల తహసిల్దారులు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏటీసి కోర్సుల గురించి విస్తృత ప్రచారం కల్పించాలి



- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- పెట్రోల్ బంక్ ఏర్పాటుకు స్థల పరిశీలన పూర్తి చేసి ప్రతిపాదనలు పంపాలి
- ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలి
- ప్రభుత్వ విద్యా సంస్థల్లో టాయిలెట్, కాంపౌండ్ వాల్ నిర్మాణంపై మున్సిపల్ కమిషనర్లు దృష్టి పెట్టాలి
- జూనియర్ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి
- ఐటిఐ, ఏటిసి ప్రవేశాలు, అక్షరాస్యత, పారిశుధ్య నిర్వహణ, పెట్రోల్ పంపు ఏర్పాటు, తదితర అంశాలపై సమీక్షించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం, కలెక్టరేట్, జులై 29 నవభూమి ప్రతినిధి::** ఐటిఐ, ఏటిసి సెంటర్ లలో ఉన్న కోర్సుల గురించి జిల్లాలో విస్తృత ప్రచారం కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మంగళవారం ఐటిఐ ప్రవేశాలు, అక్షరాస్యత, పారిశుద్ధ్య నిర్వహణ, పెట్రోలు పంపు ఏర్పాటు, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో బి.పి.సి.ఎల్, ఐ.ఓ.సి.ఎల్ ప్రతినిధులతో కలిసి గుర్తించిన స్థలాలను పరిశీలించి పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, అనుకూలంగా ఉన్న స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఖమ్మం జిల్లాలో ఏదులాపురం, రఘునాథపాలెం, మధిర, సత్తుపల్లి పరిసర ప్రాంతాల్లో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన స్థలం తహసీల్దార్ల సమన్వయంతో ఎంపిక చేయాలని అన్నారు. ప్లాంట్ నిర్మాణానికి గల అవకాశాలపై రిపోర్ట్ అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఐటిఐ, ఏటిసి కేంద్రాలలో మొత్తం 255 సీట్లు ఖాళీగా ఉన్నాయని అన్నారు. జిల్లాలోని ప్రతి మండలంలోని గ్రామాలు, పట్టణ ప్రాంతాలను కవర్ చేస్తూ ఐటిఐ, ఏటిసి కోర్సుల పట్ల యువతకు అవగాహన కల్పించాలని, వీటికి జెడ్పీ సీఈఓ, మున్సిపల్ కమీషనర్ పూర్తి సహకారం అందించాలని అన్నారు. ఐటిఐ, ఏటీసీ సెంటర్ లో అందుబాటులో ఉన్న కోర్సులు, సీట్ల గురించి చిన్న, చిన్న వీడియోలు చేసి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయాలని అన్నారు. ఇంటర్ డ్రాప్ ఔట్ విద్యార్థుల వివరాలను సేకరించి, వారికి ఐటిఐ, ఏటీసీ కోర్సుల గురించి వివరించి వారికి ఆసక్తి కల్గిన కోర్సులో జాయిన్ చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో అక్షరాస్యత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, మహిళా సంఘాల పరిధిలో చదవడం, రాయడం రాని వారిని గుర్తించాలని అదనపు కలెక్టర్ అదనపు డి.ఆర్.డి.ఓ. ను ఆదేశించారు. అక్షరాస్యత పెంచడం పై రిసోర్స్ పర్సన్ కు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. జిల్లాలో గుర్తించిన 10వ తరగతి పాస్ కాని ప్రజలకు అవగాహన కల్పించి ఆగస్టు 5 వరకు ఓపెన్ స్కూల్ లో జాయిన్ చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా అభివృద్ధి పనులను చేసామని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఎక్కడైనా టాయిలెట్ మరమ్మత్తులు, కాంపౌండ్ వాల్ మరమ్మతులు, ఇంకుడు గుంతల నిర్మాణం వంటి పనులకు మున్సిపాలిటీల ద్వారా అవసరమైన ప్రతిపాదనలు ఆగస్టు 10 లోపు అందించాలని అన్నారు. మున్సిపాలిటీలలో ఉన్న జూనియర్ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ లేని పక్షంలో 5 కంప్యూటర్ లతో ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పాలిటెక్నిక్ కళాశాలలో కోర్సుల వివరాలు, అందుబాటు లో ఉన్న సీట్లపై మున్సిపాలిటీ, స్థానిక సంస్థల ద్వారా ప్రచారం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్.సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, ఆర్డీఓ నరసింహా రావు, అడిషనల్ డిఆర్డీవో జయశ్రీ, ఖమ్మం మున్సిపల్ సహాయ కమిషనర్ అనిల్ కుమార్, మునిసిపల్ కమీషనర్లు శ్రీనివాస రెడ్డి, సంపత్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు, అశ్వారావుపేట ఆసుపత్రులలో

# అందుబాటులోకి రక్త నిల్వ కేంద్రాలు

- ఆసుపత్రులకి అందిన అనుమతి పత్రాలు
- రక్తం కోసం దూరప్రాంతాలకు వెళ్ళే దుస్థితి నుండి విముక్తి
- ప్రత్యేక కృషి చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, డిసి వాచ్ ఎస్ డాక్టర్ రవిబాబు
- జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమన్వయంతో అనుమతులను సాధించిన వైద్య సిబ్బంది



**కొత్తగూడెం జులై 29, నవభూమి ప్రతినిధి:** జిల్లాలో కేవలం కొత్తగూడెం, భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రులలో మాత్రమే రక్త నిధి కేంద్రాలు ఉండగా ఇప్పుడు నూతనంగా అశ్వారావుపేట, మణుగూరు ఏరియా ఆసుపత్రులలో సైతం రక్త నిల్వ కేంద్రాల సేవలు అందుబాటులోకి రానున్నాయి. వాటికి సంబంధించిన లైసెన్స్ కూడా ఆయా ఆసుపత్రులకు లభించింది. అతి త్వరలో ఎల్లందు లో సైతం రక్త నిల్వ కేంద్రం సేవలు రానున్నది. ప్రస్తుతం గర్భిణి స్త్రీలు, సికిల్ సెల్ అనేమియా, తలసేమియా, ఇతర రక్త హీనత తో ప్రతి నెల రక్తం ఎక్కించుకోవాల్సిన వారికి, రోడ్డు ప్రమాదాలు వంటి సందర్భంలో రక్తం కోసం మణుగూరు, అశ్వారావుపేట, ఇల్లందు నుండి సమీపంలో కొత్తగూడెం, భద్రాచలం, సత్తుపల్లి లేదా పాల్వంచ వెళ్ళవలసి ఉంటుంది. కానీ ఇప్పుడు అశ్వారావుపేట, మణుగూరు ఏరియా ఆసుపత్రుల లోనే రక్తం అందుబాటులో ఉంటుంది. తద్వారా ఎమర్జెన్సీ సమయంలో తక్షణ చికిత్స అందుతుంది. గోల్డెన్ హవర్ లో చికిత్స ఇచ్చి ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుంది. 2023 లో మంజూరైన ఇల్లందు, మణుగురు, అశ్వారావుపేట ఆసుపత్రుల రక్త నిల్వ కేంద్రాలు కొన్ని సాంకేతిక సమస్యలు వల్ల ప్రారంభానికి నోచుకోలేదు. ఈ సమస్యని స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా తెలుసుకున్న జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ప్రత్యేక చొరవ చూపి డ్రగ్ ఇన్స్పెక్టర్ కి ఆదేశాలివ్వగా మంగళవారం అనుమతి పత్రాలు మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ని కలిసి డీ సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఎంత వేగంగా ఇల్లు పూర్తి చేస్తే, అంతే వేగంగా ప్రతివారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు జమ
- అర్హులందరికీ విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు
- రఘునాథపాలెం మండలం పువ్వాడ నగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం నవభూమి బ్యూరో, జూలై 29:** ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టేలా వారిని అన్ని విధాలుగా అధికారులు సహకరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. రఘునాథపాలెం మండలం పువ్వాడ నగర్ గ్రామంలో జిల్లా కలెక్టర్, ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన లబ్ధిదారులు చేపట్టిన ఇండ్ల నిర్మాణాలను మంగళవారం తనిఖీ చేశారు. ఇంటి నిర్మాణం, పనులలో నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు సత్వరమే ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. వివిధ కారణాల వల్ల ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్దిదారులను కలిసి, వారికి ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటు గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు. నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని, నిబంధనలకు అనుగుణంగా ఇండ్ల నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అధికారును కలెక్టర్ ఆదేశించారు. ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ పలుకరించి, ఇంటి నిర్మాణానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని, వివిధ దశలను అనుసరిస్తూ వెంట వెంటనే డబ్బులను ఖాతాలో జమ చేయిస్తామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెరగాలని, మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు



గ్రౌండ్ అయ్యే విధంగా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. శ్రావణ మాసంలో పెండింగ్ ఇండ్ల మార్కింగ్ పనులు కూడా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలు నియంత్రణలో ఉండేలా మండల స్థాయి కమిటీ పని చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి మండలంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభమయ్యే విధంగా అధికారులు లబ్ధిదారులతో చర్చలు జరపాలని కలెక్టర్ తెలిపారు. నగదు సమస్య ఉన్న లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించేందుకు కార్యచరణ చేపట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు క్యాప్చర్ చేస్తూ ఆన్ లైన్ లో నమోదు చేయాలని, లబ్ధిదారులకు ప్రభుత్వ తరపు నుంచి ఆర్థిక సహాయం సకాలంలో అందేలా అధికారులు చూడాలని, మన దగ్గర పెండింగ్ ఉండకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని, ఇసుక తీసుకెళ్ళెందుకు కూలీ, రవాణా చార్జీలు మాత్రమే లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందని, జిల్లాలో ఎక్కడైనా ఇసుక సరఫరా కోసం వసూలు చేస్తే అధికారుల దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట జడ్పీ సీఇవో దీక్షా రైనా, రఘునాథపాలెం తహసిల్దార్ శ్వేత, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కొత్తగూడెం ఏరియా డంప్ యార్డ్‌పై వనమహోత్సవం

- పాల్గొన్న సి అండ్ ఎం డి బలరాం










**కొత్తగూడెం జులై 29 నవభూమి ప్రతినిధి:** సింగరేణి వ్యాప్తంగా తలపెట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొత్తగూడెం ఏరియా లోని జికేఓసిలో గల డంప్ యార్డ్ పై వనమహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం పాల్గొన్నారు. ముందుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు చైర్మన్ కు పుష్పగుచ్చాన్ని ఇచ్చి స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ మొక్కలు నాటడంలో ముందు వరుసలో ఉంటుందని బొగ్గు ఉత్పత్తిలో భాగంగా సింగరేణి సంస్థ తప్పక మొక్కలు, చెట్లను నాటాలని అలాగే చుట్టుపక్కల ప్రభావిత ప్రాంతాల వారికి కూడా మొక్కలను నాటి వాటిని పరిరక్షించేలా ప్రోత్సహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వారు ఇప్పటివరకు 19,775 మొక్కలను నాటడం జరిగిందని ఈరోజు ఈ కార్యక్రమంలో 225 మొక్కలను నాటి 20,000 మొక్కలు నాటుతానని తెలియజేశారు.

ప్రతి ఉద్యోగి మొక్కను నాటడం బాధ్యతగా స్వీకరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం వలన వాతావరణ సమతుల్యమై ప్రకృతి విపత్తులు సంభవించకుండా ఉంటాయని తెలియజేశారు.

ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ వనమహోత్సవములో భాగంగా కొత్తగూడెం ఏరియా కు నిర్దేశించిన 85 హెక్టార్లలో 3.5లక్షల మొక్కలు నాటడానికి ప్రణాళికలు చేస్తున్నామని, అన్నారు. చైర్మన్ ఒక్కరే 20 వేల మొక్కలు నాటి మన అందరికీ ఆదర్శంగా ఉన్నారని, ఈరోజు కొత్తగూడెం జీకే ఓసీ డంప్‌పై 225 మొక్కలు నాటడం ద్వారా ఈ రికార్డు సొంతం అవుతుందని ఆ రికార్డును మన కొత్తగూడెం ఏరియాలో నెలకొల్పడం ఎంతో గర్వించదగిన విషయమని అన్నారు.

చైర్మన్ చేసిన మొక్కల నాటే బృహత్పర కృషికి గుర్తింపుగా విశ్వగురు వారు వరల్డ్ రికార్డులో చోటు ఇవ్వడం జరిగిందన్నారు. వారు

ఆరేళ్లలో సింగరేణిలో 35కు పైగా చిట్టడవులను సృష్టించి, దేశంలో 20 వేల మొక్కలను నాటిన మొదటి సివిల్ సర్వీసెస్ అధికారిగా రికార్డు నెలకొల్పడం జరిగిందని అన్నారు. ఇందు నిమిత్తం సర్టిఫికేట్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ తో విశ్వ గురు సంస్థ వారు చైర్మన్ గారిని సన్మానించారు.

అనంతరం జిఎం (సిడిఎన్) ఎస్.డి ఎం. సుభాని చైర్మన్ ఆరేళ్లలో సింగరేణి ఏరియాల నందు నాటిన ప్లాంటేషన్ లపై దృశ్యరూపకమున పుస్తకమును రూపొందించి ఆ పుస్తక ఆవిష్కరణ ను చైర్మన్ తో చేయించారు. అనంతరం ఈ వన మహోత్సవ కార్యక్రమానికి హాజరైన వక్తలు మాట్లాడుతూ ముందుగా చైర్మన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, అలాగే మనమందరం వారిని స్ఫూర్తిగా తీసుకొని, ప్రతి ఒక్కరు మొక్కలను నాటి భావితరాల వారికి సమతుల్యమైన వాతావరణం ఇవ్వడంలో తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఈ ఎం) డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్, ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు గారు, డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు (ఐఏఎస్) కొత్తగూడెం ఏరియా డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ కృష్ణగౌడ్, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ కోటేశ్వరరావు, జిఎం ( సిడిఎన్ ) మర్ది కర్ణాకర్ రెడ్డి, ఇంట్రెప్రెనేర్, లిగ్నేంటింగ్ మైండ్స్ స్మార్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వాక్ ఫర్ వాటర్, సత్యవోలు రాంబాబు, ఎండి విశ్వగురు వరల్డ్ రికార్డ్స్, జిఎం ఎన్విరాన్మెంట్ బి సైదులు, ఎస్ ఓ టు జిఎం జి.వి కోటిరెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ జీకే ఓసి ఎం శ్రీ రమేష్, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి జె. గట్టయ్య, కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, కొత్తగూడం ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు ఎం వి నరసింహారావు, ఏజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహన్, ఎస్ఓఎం ఎన్విరాన్మెంట్ టి.సత్యనారాయణ, ఫారెస్ట్ మేనేజర్ హరినారాయణ, జికేఓసి మేనేజర్ రామచంద్ర మురళి, ఐటి మేనేజర్ శేషశ్రీ, ఇతర విభాగాల అధిపతులు, అధికారులు జికేఓసి ఓసి అధికారులు, ఇతర నాయకులు , సూపర్వైసర్లు, ఉద్యోగులు, ఎస్ఎన్‌పిసి సిబ్బంది మరియు డిఎల్ఆర్ కార్మికులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ ఆకస్మిక తనిఖీ

## చంద్రు తండాలో డెంగ్యూ నివారణపై కీలక సూచనలు






**తిరుమలాయపాలెం నవభూమి జూలై 29-** తిరుమలాయపాలెం మండలంలోని చంద్రు తండా గ్రామపంచాయతీలో అదనపు కలెక్టర్ శ్రీజ మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గ్రామంలో ఇటీవల డెంగ్యూ కేసులు నమోదు కావడంతో ఆమె పలు కీలక సూచనలు చేశారు. ఆసుపత్రిని సందర్శించిన అదనపు కలెక్టర్ వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని రోగులకు మెరుగైన వైద్యం అందించాలి అని తెలిపారు. ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్, ఫార్మసీలను తనిఖీ చేసి, స్టాక్ వివరాలను అడిగితెలుసుకున్నారు.

డెంగ్యూ నివారణ చర్యల్లోభాగంగా:

హెల్త్ క్యాంపులు నిర్వహించాలి డి-వాటరింగ్ (నీరు నిల్వ కాకుండా చర్యలు) తీసుకోవాలి ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల వద్ద ర్యాపిడ్ టెస్ట్ కిట్లు అందుబాటులో ఉండాలన్నారు గ్రామ యువతను టీమ్‌లుగా ఏర్పాటుచేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు అలాగే ప్రజలలో సీజనల్ వ్యాధులపై అవగాహన పెంచాలి, అనారోగ్యబారిన వారు వెంటనే సిహెచ్సి లేదా జిల్లా ఆస్పత్రులకు తరలించాలని ఆమె చెప్పారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులకు కూడా స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ:మురుగు కాలువలలో నీరు నిలకడ నివారించాలివీధుల్లో ఫీమొఫాస్ స్ప్రే చేసి దోమలనివారణ చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి టి. రాంబాబు జిల్లా వైద్యాధికారి వి. సుబ్బారావు ఎంపీడీఓ ఎస్.కె. సిలార్ సాహెబ్ ఎంపీఓ పి. సూర్యనారాయణ పిహెచ్సీ డాక్టర్ వసుంధ ర పంచాయతీ కార్యదర్శులు చంద్రు తండా మాజీ సర్పంచ్ శ్రీ బోడ మంచా నాయక్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కేజేఆర్ పుట్టినరోజు సందర్భంగా ఆశా వర్కర్లకు చీరల పంపిణీ

**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** జూనియర్ కేజేఆర్ పుట్టినరోజు సందర్భంగా ఆశా వర్కర్లకు చీరలు పంపిణీ చేసారు. బొల్లారం మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు బిజెపి నాయకుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి కుమారుడు (జూనియర్) కొత్వాల్ జయరాం రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సమాజ శ్రేయస్సు తమ శ్రేయస్సుగా భావించి అహర్నిశలు కష్టపడుతున్నటువంటి ఆశ వర్కులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఎప్పుడు ప్రజల కోసం పగలు రాత్రి తేడా లేకుండా ఎవరికి ఏ ఇబ్బంది కలిగి ఉన్న ఆశ వర్కర్లు వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య విషయాలను చూడడం సమాజ శ్రేయస్సు కోసం కష్టపడే ఆశ వర్కర్లకు మా కుమారుడు పుట్టినరోజు సందర్భంగా చీరలు ఇవ్వడం చాలా సంతోషంగా భావిస్తున్నానని బొల్లారం మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు కేజెఆర్ ఆనంద్ కృష్ణా రెడ్డి అన్నారు.అనంతరం బొల్లారంలోని చర్చి బస్తీలో ఉండే మనెమ్మ కుమారుడు రవి 30 సంవత్సరాలు లివర్ సమస్యతో బాధపడుతున్న రవి తల్లి మన్నెమ్మ ఆనంద్ కృష్ణారెడ్డికి వచ్చి నా కొడుకుకు లివర్ ప్రాబ్లం ఉంది సార్ నేను పెన్షన్ తోనే జీవనం సాగిస్తున్నాను నాకు ఏదైనా సహాయం చేయమని కోరగా ఆనంద్ కృష్ణారెడ్డి వెంటనే స్పందించి తన ఇంటికి వెళ్లి మూడు నెలల సరిపోయే నిత్యవసర సరుకులు,ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలు అందచేశారు.

# విద్యార్థి వరుణ్ సందేశ్‌కు ప్రోత్సాహకం అందించిన దండెం సత్యనారాయణ రెడ్డి





**ఎర్రుపాలెం,నవభూమి,జులై 29:** మండల పరిధిలోని జమలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదో తరగతి వరకు చదివిఎర్రుపాలెం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో అత్యధిక మార్కులు(551)సాధించి బాసరలో త్రిబుల్ ఐటీ సీటు సాధించిన విద్యార్థి పాముల వరుణ్ సందేశ్ కు ఎర్రు పాలెంనకుచెందిన విశ్రాంత ఉపాధ్యాయు లు దండెం సత్యనారాయణ రెడ్డి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం పాఠశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో అందించారు. ఈసందర్భంగా సత్యనారా యణ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలోఎస్సీ, ఎస్టి,బీసీ తదితర విద్యార్థులు కష్టపడి మంచిగాచదువుకోవాలని ఆకాంక్షించారు. పేదవారి తలరాతను మార్చేది చదువు మాత్రమే తెలిపారు.అందరూ కూడా మంచిగా చదువుకొని ప్రభుత్వం అందించే ఫలాలనుపొంది మంచిజీవితాన్ని ఏర్పరు చుకోవాలనిఅన్నారు.ఈవిద్యాసంవత్సరం10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించే విద్యార్థులకు నగదు ప్రోత్సాహం తో పాటు పైచదువులకు అవసరమైన టెస్ట్ బుక్స్,దుస్తులు అందిస్తామని విద్యా ర్థులకు తెలిపారు. విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు,గురువులకు, గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని కోరారు.పాఠశాల ప్రధానో పాధ్యాయులు నాగులంచ జ్యోతిశ్రీ మాట్లాడుతూ వరుణ్ సందేశ్ ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థు లు మంచిగా చదువుకోవాలని తెలిపారు. గ్రామ పెద్దలు విద్యావేత్తల సలహాలు సూచనలు పాటిస్తూ వారి సహాయ సహ కారాలను పొందేటట్టుగాచదువుకోవాలని తెలిపారు.ముఖ్యంగా10వ తరగతి విద్యా ర్థులు వచ్చే సంవత్సరము నూరు శాతం ఫలితాలు సాధించేటట్టుగా చదువుకోవా లని తెలిపారు.ఈసందర్భంగా సత్యనారా యణ రెడ్డి ని పాఠశాల హెచ్ఎం జ్యోతి శ్రీ ఉపాధ్యాయులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వేములపల్లి బాలకృష్ణ, వీరమాచినేని వత్సలదేవి, పద్మజ, సోమ లక్ష్మి, యాకోబు, తిరుమల, సుమలత, లక్ష్మి ,శ్రీను, విద్యార్థులు పాల్గొన్నారు.

# నానో డిఏపి వాడకంతో రైతులకు ఖర్చు తక్కువ, దిగుబడి ఎక్కువ

## ■ కామేపల్లి ఏవో బి.తారా దేవి



**కామేపల్లి, నవభూమి,జూలై 29 :** కామేపల్లి మండలం కొమ్మినేపల్లి, ముచ్చర్ల, గోవింద్రా ల,జాస్తిపల్లి, గ్రామాలలో రైతు లకు పత్తి పంట పై నానో డి ఎ పి ఉపయోగాలపై మంగళవా రం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.నానో డిఏపి వాడకం,వ్యవసాయంలో నూ తనంగా వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు అలవర్చుకోవాలని తద్వారా రైతుల పెట్టుబడి ఖర్చులు తగ్గి అధిక పంటల దిగుబడి పెరిగి అధిక ఆదాయం పొందవచ్చు నని మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారా దేవి ఈ సందర్భంగా పేర్కొన్నారు. నానో డిఏపి ఆధునిక సాంకేతి క పరిజ్ఞానంతో తయారు చేసిన ప్రత్యేక రకమైన ద్రవ రూప ఎరువు ద్వారా మొక్కల పత్రాల రంధ్రాల ద్వారా పోషకాలు నేరుగా మొక్కలోకి వెళ్లడం ద్వారా పంటలు దిగుబడిపై గణనీయమైన సానుకూల ప్రభావం చూపే అవకాశం ఉందని అన్నారు. ముఖ్యంగా ప్రారంభ దశలో మొక్కలకు భాస్వరం ఎరువులు వాడడం ద్వారా వేరు వ్యవస్థ పటిష్టంగా ఉంటుంది వేరు వ్యవస్థ బాగా పెరిగినప్పుడే పంటలు ఏపుగా పెరిగి మంచి దిగుబడి ఇచ్చే అవకాశం ఉందని,బాస్వరం ఎరువుల ద్వారా పూత దశలో కూడా మంచి సానుకూల ప్రభావం ఉండే అవకాశం ఉంటుందని వివరించారు. క్షేత్రస్థాయిలో రైతులు మోతా దుకు మించి ముఖ్యంగా రసాయన ఎరువులు 20.20.0.13, డిఏపి లను వాడడం ద్వారా నేల కాలు ష్యంతో పాటుగా రైతులకు పెట్టుబడి ఖర్చులు పెరుగుతు న్నాయని తెలిపారు.అదే విధంగా సాంప్రదాయ పద్ధతిలో గుళికల రూపంలో వేసిన ఎరువుల్లో కేవలం 30 నుంచి 40 శాతం మాత్రమే పంట తీసుకోవడం జరుగుతుందని అన్నారు.మిగతా ఎరువులు వృధాగా పోయే అవకాశం ఉంటుందని ఈ నానో టెక్నాల జీ ద్వారా తయారుచేసిన నానో డిఏపి విధానంలో పత్ర రంధ్రాల ద్వారా భాస్వరం ఎరువులు మొక్కలకు 70 నుంచి 80 శాతం సంగ్ర హించడం ద్వారా ఎరువుల ఎరువుల వినియోగ సామర్థ్యం పెరిగి రైతుకు పంట దిగుబడి లో మంచి ప్రభావం చూపుతుం దని తెలిపారు.రైతుకు అతి తక్కువ ఖర్చుతో ఈ ద్రవరూప ఎరువులు వాడడం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయని, ఈ ఆధునిక సాంకేతిక పరిజ్ఞా నంపై వ్యవసాయ శాఖ ద్వారా క్షేత్రస్థాయిలో విస్తృతంగా రైతు లకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు పి.శ్యాం సుందర్ రెడ్డి,ఎన్.చిత్తరంజన్ దాస్, వ్యవసాయ విస్తరణ అధికారులు బి.భాస్కర్,జి. దీపక్ రెడ్డి,జీ.ఉష ,ఇఫ్కో కంపెనీ మేనేజర్ నాగార్జు న ,రైతులు పాల్గొన్నారు.

# తిరుమలకు వైభవంగా ప్రారంభమైన మహాపాదయాత్ర

## ■ 21వ మహాపాదయాత్రలో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్



**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** పటాన్ చెరు పట్టణం నుండి తిరుమలకి సీసాల రాజు ఆధ్వర్యంలో ప్రారంభమైన 21వ మహాపాదయాత్రలో మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాండిడేట్ నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు.దైవచింతనతో కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి చెంతకు 20సార్లు పాదయాత్ర పూర్తిచేసి నేడు 21వ సారి ప్రారంభించడం గొప్ప విషయం అని నీలం మధు అన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం పటాన్ చెరు పట్టణం మహంకాళి ఆలయం నుండి తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వద్దకు సీసాల రాజు ఆధ్వర్యంలో చేపట్టిన 21వ మహాపాదయాత్రలో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సీసాల రాజు మరియు వారి మిత్రబృందాన్ని ఘనంగా సత్కరించి పాదయాత్ర దిగ్విజయంగా పూర్తిచేయాలని ఆకాంక్షించి కాసేపు వారి వెంట నడిచారు, ప్రతి ఏడాది దైవచింతనతో చేపట్టే పాదయాత్ర మంచి పరిణామం అని నీలం మధు ముదిరాజ్ అన్నారు.స్వామివారి కృపాకటక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు..